## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 57 | volume: 1, Issue:57 | మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


# మేడారం జాతరను ఘనంగా నిర్వహించాలి

- లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి...
- భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణం...
- జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయండి...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం ఆదివాసీ గిరిజన జాతరను మరింత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. జాతర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి మంగళవారం రోజు ప్రత్యక్షంగా మేడారం క్షేత్ర స్థాయి సందర్శించనున్నారు. మేడారం జాతర కోసం గతంలో తాత్కాలిక ఏర్పాట్లు జరిగేవి. మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనుల కోసం వంద రోజుల కార్యాచరణను నిర్దేశించిన ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నారు. మేడారం పూజరులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై మేడారంలో సమీక్షిస్తారు. ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కోట్లాది భక్తులు వచ్చే జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం, బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలు ఆచరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగవద్దనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతి నిర్మాణం, ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో ప్రభుత్వం చేపట్టనుంది. ఆదివాసీల సంప్రదాయాలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేడారం జాతరను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఇటీవలే అధికారులను ఆదేశించారు.రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగింది. వారాంతం, ఇతర సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత పెరుగుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన వసతి, సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. మేడారం అభివృద్ధి పనులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయటంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం ఊతమివ్వనుంది. ఫలితంగా మేడారం సమీపంలో ఉన్న రామప్ప, ఇతర ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉ పాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

## వారి జోలికొస్తే మాడి మసైపోతావ్..



- పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దు
- రేవంత్ ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ మాస్ వార్నింగ్


మేడ్చల్ : హైడ్రా అధికారులకు దమ్మలంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు ఎంపీ ఈటల రాజేందర్. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను కూలగొట్టింది హైడ్రా. కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను ఇవాళ(సోమవారం) పరామర్శించారు ఈటల రాజేందర్. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటున్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటున్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని చెప్పుకొచ్చారు ఎంపీ ఈటల రాజేందర్. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టుకొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు.

## తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్ద అంబర్‌పేట మొదలైన ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచిపోయింది. ఖైరతాబాద్ – రాజ్ భవన్ రోడ్డులో మోకాలి లోతు వరకు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా మరియు జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## బడాబాబుల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం





- గాజులరామారంలో ఆక్రమణల కూల్చివేత..
- 317 ఎకరాల భూమికి కబ్జాల నుంచి విముక్తి..
- రూ. 15 వేల కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా..

బడా బాబుల కబ్జాలపై హైడ్రా ఆదివారం ఉక్కుపాదం మోపింది. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలో పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమిని కాపాడింది. సర్వే నంబరు 307తో పాటు పలు సర్వే నంబర్లలో ఉన్న 317 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ప్రభుత్వ భూమిలో వెలిసిన వెంచర్లను, లే ఔట్లను తొలగించింది. స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో తిష్ట వేసిన కబ్జాదారుల భరతం పట్టింది. ఇదే సర్వే నంబరు చుట్టూ కబ్జాలు జరగగా.. ప్రగతినగర్ వైపు ఏకంగా లేఔట్‌లు, వెంచర్లు వేశారు. ఇందులో రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ యజమానులు, కొంతమంది అధికారులు ఉన్నారు. 12 ఎకరాలలో వెలిసిన వెంచర్‌తో పాటు.. 20 ఎకరాల మేర ఉన్న లే ఔట్‌ను తొలగించింది. అందులో తాత్కాలికంగా బడాబాబులు వేసిన షెడ్డులను, ప్రహరీలను కూల్చివేసింది. ప్రభుత్వ భూమిలో రహదారుల నిర్మాణం, కరెంటు కనెక్షన్లు ఇలా దర్జాగా సాగిపోయిన బడాబాబుల దందాకు హైడ్రా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఆక్రమణలను తొలగించిన తర్వాత చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తోంది.

## గాజులరామారంలో పేదల ఇళ్ల కూల్చివేతపై కవిత తీవ్ర ఆగ్రహం



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఆయన కబ్జా చేశారంటున్న 12 ఎకరాల భూమి సంగతి ఏంటని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గాజులరామారంలో హెచ్‌ఎండీఏ చేపట్టిన కూల్చివేతల బాధితులను పరామర్శించిన ఆమె, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గాజులరామారంలో పర్యటించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. కూలిపని చేసుకుని బతికే పేదల ఇళ్లను కూల్చడంలో హీరోయిజం ఏముందని హెచ్‌ఎండీఏ అధికారులను నిలదీశారు. “పెద్దవాళ్లు చేసిన ఎకరాల కొద్దీ కబ్జాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? ముందు అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల సంగతి తేల్చండి” అని ఆమె డిమాండ్ చేశారు. పండుగ సమయంలో పేదల జీవితాలతో ఆడుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆదివారం రోజున ఇళు కూల్చడం అమానుషమని మండిపడ్డారు. కూల్చివేతలకు గురైన బాధితులకు ప్రభుత్వం తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని, తక్షణ సాయంగా రూ. 50 వేలు అందించాలని కవిత డిమాండ్ చేశారు. వచ్చే నెల 6వ తేదీలోగా బాధితులకు న్యాయం జరగకపోతే ఊరుకునేది లేదని స్పష్టం చేశాంబాధితుల వివరాలు తానే స్వయంగా సేకరించి, ప్రభుత్వ కార్యాలయానికి వస్తానని, ఎక్కడికి రావాలో చెప్పాలని సవాల్ విసిరారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారినా పోచమ్మ బస్తీ పరిసరాల్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడలేకపోయారని, ఇప్పుడు హడావుడిగా వచ్చి పేదలపై ప్రతాపం చూపడం దారుణమని అన్నారు.

## ఇకపై ఇది తెలంగాణ భవన్ కాదు.. జనతా గ్యారేజ్

- ఆర్ఆర్ఆర్ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది...
- సమస్యల పరిష్కారానికి తెలంగాణ భవన్‌లో న్యాయవాదుల సాయం...
- అలైన్‌మెంట్లు మార్చడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని విమర్శ...



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై తెలంగాణ భవన్ కేవలం పార్టీ కార్యాలయం కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించే ‘జనతా గ్యారేజ్’ అని ఆయన ప్రకటించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇక్కడికి రావచ్చని, న్యాయ సహాయం కోసం నిపుణులైన న్యాయవాదులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ వల్ల నష్టపోతున్న రైతులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. నల్గొండ, సూర్యాపేట, గజ్వేల్, సంగారెడ్డి నియోజకవర్గాల నుంచి వచ్చిన బాధితులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులతో తామే స్వయంగా రోజుల తరబడి చర్చలు జరిపి, మెరుగైన పరిహారం, ఇళ్లు ఇచ్చి ఒప్పించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయికి వెళ్లడానికే ముఖం చాటేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే అలైన్‌మెంట్లు మార్చి రైతులను ఇబ్బందులకు గురిచేసిందని కేటీఆర్ విమర్శించారు. అలైన్‌మెంట్లు మార్చి పేదల జీవితాలతో ఆడుకోవడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని అన్నారు. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను శాస్త్రీయంగా ఖరారు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటంలో రైతులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు గ్రామ గ్రామాన తీర్మానాలు చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని ఆయన రైతులకు సూచించారు. అలా చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సమస్యను పరిష్కరిస్తాయని తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**గజ్వేల్ సెప్టెంబర్ 22 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో గౌడ సంఘం అధ్వర్యంలో ఈత వనంలో ఈదులు గీసుకోవడానికి ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి ముహూర్తం చేయడం జరిగినది ఈ సందర్భంగా గౌడ సంఘం కులాస్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరాకు నూతనంగా కళ్ళు దుకాణం ఓపెన్ చేసుకుంటాం కాబట్టి ఇందులో భాగంగా ఈరోజు గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఈత చెట్టుకు పూజ చేసి చెట్లు ముహూర్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కమిటీ సభ్యులు కొత్తపల్లి ఎల్లా గౌడ్ మాసన్ పల్లి రాములు గౌడ్ బొర్రణ సత్తయ్య గౌడ్ సిల్వరి నరసింహులు గౌడ్ పాల ఆశయ గౌడ్ మామిడి స్వామి గౌడ్ చిలువేరి వెంకట్ గౌడ్ బొర్రణ పోషయ్య గౌడ్ పాల నరసింహులు గౌడ్ సిల్వరి స్వామి గౌడ్ కొత్తపల్లి స్వామి గౌడ్ సిలివేరి స్వామి గౌడ్ పాల రమేష్ గౌడ్ కొత్తపల్లి బాల్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## శివాలయం కాలనీలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

**గజ్వేల్ సెప్టెంబర్ 22 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని శివాలయం కాలనీలో ఘనంగా మొదటి రోజు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ తెలంగాణలో ప్రత్యేకంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలకు కాలనీలో ప్రత్యేకంగా అన్ని ఏర్పాట్లు చేయడం అభిందనీయం అని,బతుకమ్మ ఆడిన తర్వాత చెరువులో బతుకమ్మ ను వేయడం అందుకు బిన్నంగా కాలనీలో ఒక ప్రత్యేక స్థలంలో ట్యాంక్ ఏర్పాటు చేసి మహిళలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన కాలనీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్,లయన్ నేతి శ్రీనివాస్, జె శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కాలనీలో అందరికీ సంతోషం ఉండాలని ఈ సంవత్సరం ప్రత్యేకంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలతో బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.



## స్వస్థ నారీ శశక్త్ అభియాన్ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ వైద్యులు



**సెప్టెంబర్ 22 కొడిమ్యాల మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ శశక్త్ అభియాన్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈరోజు కంటికి సంబంధించిన వ్యాధుల గురించి కంటి వైద్య నిపుణులు డాక్టర్ సుజాత గారు ఆప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి గారు కార్యక్రమానికి వచ్చిన ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. అంగన్వాడీ విభాగం సూపర్వైజర్స్ పోషణ అభియాన్ గురించి ప్రజలకు వివరించారు. మంచి ఆహారం తీసుకోవాలని ఆకుకూరలు ఎక్కువగా తినాలని తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అర్చన గారు షుగర్, బీ పీ గురించి అవగాహన కల్పించారు. ప్రజలకు యోగ గురించి, యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ నరేష్ గారు, డాక్టర్ పరమేశ్వరి, కంటి వైద్య నిపుణులు సుజాత గారు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి, సూపర్వైజర్, వెంకట నర్సమ్మ, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నిర్మూలనకు చట్టం చేయాలి



**–జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్...**

**జహీరాబాద్, సెప్టెంబర్ 22 (మన వార్త):** మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జ్ఞాన గృహ సందర్శన (జిజిఎస్) లో భాగంగా ఎంఎన్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ బైరి నరేష్, గాండ్ల సుజాత టీచర్లు సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ జర్నలిస్టు అశోక్ కుమార్ ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యమ సానుభూతి పరుల సమక్షంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జాతీయ సమన్వయకర్త సుజాత టీచర్ మాట్లాడారు. ప్రపంచం మొత్తం సైన్స్ వెంట వెళుతూ ఉంటే మన రాష్ట్రం మూఢ నమ్మకాలలో కూరుకు పోతుందని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు మూఢ నమ్మకాలు విడిచి పెట్టాలని, మత పెద్దలు భక్తిని మూఢ నమ్మకాలను వేరు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రాంతంలో మూఢ నమ్మకాలు పెరిగి పోతున్నాయని వీటి నిర్మూలనకు ప్రభుత్వము చట్టం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులను శాస్త్రీయంగా తీర్చి దిద్దాలని, సమాజాన్ని తీర్చి దిద్దడం లో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. అనంతరం డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మూఢ నమ్మకాలు చోటు చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు. విద్యార్థులు యువత కుల మతాలకు అతీతంగా ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఎస్ జిల్లా సమన్వయకర్త టి అశోక్ కుమార్, సభ్యులు అనురాధ, పెన్ గన్ ఎడిటర్ నర్సింలు, విలేకరి రవికుమార్, బుద్ధిస్ట్ సొసైటీ సభ్యులు రాజ్ కుమార్, సుభాష్, శంకర్, సామాజిక ఉద్యమ కారులు సిద్ధూ రావణ్, జేసిబి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రేమ్ సింగ్ రాథోడ్, నాయకులు, రాచయ్య, మనోజ్ కుమార్, మొగలయ్య, మచ్చేందర్, రాంచందర్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్ ను విమర్శిస్తే సహించేది లేదు



**గజ్వేల్ సెప్టెంబర్ 22 మన వార్త ప్రతినిధి** అక్రమ వెంచర్లు చేసి అమాయక ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని, చెరువు నీటి అలుగుకు అడ్డుకట్టలు వేసింది మీరే అని ప్రజలందరికీ తెలుసని బిజెపి యువ నాయకుడు గాడిపల్లి అనూప్ అన్నారు,గజ్వేల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ స్వగృహంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్,బీజేపీ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ప్రజలకోసం నిత్యం శ్రమిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్న నాయకుడు అని,ప్రజ్ఞాపూర్ ఊర చెరువు మత్తడి నిండి నీరు రోడ్డు మీద రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అధికారులు సమస్య పరిష్కారం చేయాలని నిరసన వ్యక్తం చేస్తే,అతనిపై అవాకులు చవాకులు మాట్లాడిన వంటేరు విజయవర్ధన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని,హెచ్చరించారు,ఇకపై మా పైన బీజేపీ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు, ఏ అర్హతతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రెస్ మీట్ పెట్టారని, బి ఆర్ ఎస్ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు,ఊర చెరువు నీరు రోడ్డు మీదికి రావడం మీ వెంచర్ వల్లే అని ఇటీవల మీ వెంచర్ కు వెళ్ళే రోడ్డు జెసిబి తో తవ్వించింది నిజం కాదా అని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చారి,కమ్మరి శ్రీను, నాయిని సందీప్,గాడిపల్లి బలరాం.

## రాజన్న గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**వేములవాడ సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి గుడిలో సోమవారం ఉదయం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 9 రోజులపాటు శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక తొమ్మిది రోజులు 9 రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. నవరాత్రుల సందర్భంగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు.

## వేములవాడ: బతుకమ్మ వేడుకలు.. ఏడు రోజులే



**వేములవాడ సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణంలో బతుకమ్మ వేడుకలను మహిళలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ మాజీ ఛైర్మన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ.. ఇతర ప్రాంతాల్లో తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ పండుగను తమ ప్రాంతంలో ఏడు రోజులు మాత్రమే జరుపుకుంటామని తెలిపారు. ఒకే రకమైన చీరలతో బతుకమ్మ ఆడడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బతుకమ్మ ఆడిన అనంతరం పట్టణంలోని మూలవాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## వేములవాడలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



**వేములవాడ సెప్టెంబర్ 22(మన వార్త ప్రతినిధి)** వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వరి దేవస్థానంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ కు అర్చకులు, వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మలు ప్రభుత్వ విప్ కు శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు.నవరాత్రి ఉత్సవాల మొదటి రోజు అమ్మవారు శ్రీ శైలపుత్రి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ మాట్లాడుతు వేములవాడ రాజన్న సన్నిధిలో దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ కూడా భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. 47 కోట్లతో రోడ్డు విస్తరణ, 76 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. శృంగేరి జగద్గురు స్వామివారి సలహా మేరకు అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నాం. త్వరలో స్వామివారి విజయ యాత్రలో వేములవాడ రాజన్న సన్నిధికి రావాల్సిందిగా ఆహ్వానించాం. ప్రజలందరికీ దేవి నవరాత్రి, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.” అని పేర్కొన్నారు.

## కిలోమీటర్ పైగా పొర్లుదండాలతో అమ్మవారికి స్వాగతం



**మల్యాల, సెప్టెంబర్ 22(మన వార్త ప్రతినిధి)** దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మల్యాలకు చెందిన పోరండ్ల మహేష్– మేఘన దంపతులు సుమారు కిలోమీటర్ పైగా పొర్లు దండాలతో జై భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించనున్న అమ్మవారికి స్వాగతం పలికారు. స్థానిక శివాలయం నుంచి వాణి విద్యాలయం వరకు అమ్మవారిని మండపానికి తీసుకొస్తున్న క్రమంలో వారు ఈ మొక్కును తీర్చుకోవడం విశేషం. ప్రధాన వీధుల గుండా కటిక నేలపై దంపతులిద్దరూ ఒకేసారి పొర్లుకుంటూ కఠినమైన ముక్కును చెల్లించడం ఇక్కడ ప్రాధాన్యత సంతరించుకుంది.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22 (మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలం నవరాత్రులలో భాగంగా కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం చైర్మన్ పసుపులేటి వీరబాబుఈ కార్యక్రమములో చైర్మన్ వీరబాబు గారు మాట్లాడుతూ నవరాత్రులు అమ్మ వారిని నియమ నిష్ఠలతో పూజించాలని అమ్మవారు కోరుకున్న వారికి కొంగు బంగారంమై కోరుకున్న కోరికలు నెరవేరుతాయని,అమ్మవారి దయ కొత్తగూడెం నియోజకవర్గం మరియు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరారు ఈకార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లె యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జల్లారపు ఈశ్వర్. రవి. వంశీ. తదితరులు యువకులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో సీసీ రోడ్లు ప్రారంభం...



**చేవెళ్ల. సెప్టెంబర్ 22 మన వార్త ప్రతినిధి.** ఈ రోజు చేవెళ్ల మండలం నాంచేరి లో ఐదు లక్షలు ఎంపీ నిధులు మరియు కిష్టాపూర్ గ్రామంలో ఎంపీ నిధులు ఐదు లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం ప్రారంభించడం జరిగింధి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం విచ్చేసారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనత పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 120 దరఖాస్తుల రాక

**-స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్...**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 22 ( మన వార్త ప్రతినిధి )** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికిమొత్తం 120 దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 28, డీఆర్డీఓకు 27, హౌసింగ్ శాఖకు 16, ఎస్డీసీకి 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా పంచాయతీ అధికారికి ఐదు చొప్పున, జిల్లా విద్యాధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారికి నాలుగు చొప్పున, ఎస్పీ ఆఫీస్ కు 3, ఏడీ (ఎస్ ఎల్ ఆర్), జిల్లా పౌర సరఫరాల అధికారి, అటవీ శాఖ, సెస్ కు రెండు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి, సీపీఓ, డీఏఓ, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎల్డీఎం, జీఎం ఇండస్ట్రీస్, ఎంపీడీవో తంగళ్ళపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే



**గజ్వేల్ సెప్టెంబర్ 22 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచేడ్ గ్రామంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఘనంగా ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ సరిత సూపర్వైజర్ భవాని పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు ఏమి కావాలి తల్లులకు ఏమి కావాలి ఎలాంటి ఆటలు నేర్పాలో వాటి గురించి తెలియజేశారు. ప్రీ స్కూల్ ఆక్టివిటీస్ గురించి, బాలింతలకు గర్భిణీ, బాలింతలకు స్త్రీలకు పౌష్టిక ఆహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వి పద్మ హెల్పర్ బి పద్మ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# అనంతారం గ్రామంలో బతుకమ్మ సంబరాలు




**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ అనంతారం గ్రామంలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది."బతుకమ్మ ఉయ్యాలో...బంగారు బతుకమ్మ ఉయ్యాలో"అంటూ పసిపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ నవ్వులు,కేరింతల మధ్య పాల్గొని పండుగ వాతావరణాన్ని అలరించారు.మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను తంగేడు,గునుగు,రకరకాల పూలతో అలంకరించి,గ్రామ మహిళలు ఒకే రంగు దుస్తులు ధరించి బతుకమ్మ చుట్టూ చేరి పాటలు పాడుతూ,ఆటలాడుతూ సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.చిన్నా,పెద్దా తేడా లేకుండా అందరూ కొత్త వస్త్రాలు ధరించి పాల్గొనడం పండుగకు మరింత శోభను చేకూర్చింది.ప్రపంచమంతా పూలతో దేవుణ్ణి పూజిస్తే,మన తెలంగాణలో మాత్రం పూలనే అమ్మవారిగా పూజించే విశిష్ట సంప్రదాయం ఉందని ఈ పండుగ ప్రతిబింబిస్తుంది.ప్రకృతిని ఆరాధించే ఈ సంస్కృతి రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తుంది.తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ పూల పండుగలో ప్రతి రోజూ ప్రత్యేక నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ.మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై,చివరి రోజు సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగుస్తుంది.చివరి రోజు మహిళలు అలంకరించిన బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమీప చెరువులో నిమజ్జనం చేస్తారు.ఆ దృశ్యం జానపద గీతాలతో,సంబర వాతావరణంలో అత్యంత వైభవంగా సాగుతుంది.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పుష్పలత పాల్గొని మహిళలతో కలిసి ఆడి పాడుతూ సంబరాల్లో భాగమయ్యారు.బతుకమ్మ వేడుకల కోసం సౌండ్ బాక్సులు డొనేషన్ చేసినందుకు మహిళలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి



**మొయినాబాద్ సెప్టెంబర్ 22:మన వార్త ప్రతినిధి** -మొయినాబాద్ మున్సిపాలిటీ లోని అజీజ్ నగర్ లో వీల్ అలైన్మెంట్ అండ్ టైర్స్ షాప్ ని పంచాలింగల రాజశేఖర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ఫిషర్ మెన్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మరియు పల్లగొల్ల అశోక్ యాదవ్ మాట్లాడుతూ యువత స్వయంకృషితో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్మిడి వెంకటరెడ్డి,మండల నాయకులు పంచలింగాల రాఘవరెడ్డి,చిలుకూరు రాజు,అంతఃపురం సదానంద గౌడ్,యాదగిరి చారి, శ్రీకాంత్,మోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి,భరత సింహారెడ్డి,రమేష్, శ్రీకాంత్ రెడ్డి,పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనం ఇస్తున్న కనకదుర్గ అమ్మవారు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 22. మన వార్త ప్రతినిధి. (టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం)** భద్రాచలం బస్ స్టాండ్ ప్రక్కన వేంచేసియున్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా వేడుకల భాగంగా ఆలయంలో ఈ రోజు ప్రత్యేకంగా అమ్మవారు బాలా త్రిపుర సుందరి అలంకారము జరగగా భక్తులు విరివిగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీదేవి మహాశక్తి త్రిపుర సుందరి రూపంలో అలంకరించబడిన ఈ దివ్యరూప దర్శనానికి ఉదయం నుంచే విశేష స్పందన లభించింది. భక్తులు పూలతో, భజనలతో అమ్మవారిని ఆరాధన చేస్తూ కుటుంబాల సౌఖ్యం, క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత విశిష్టంగా తీర్చిదిద్దాయి. దసరా నవరాత్రులలో భాగంగా ప్రతిరోజూ భిన్న రూపాలలో జరిగే అమ్మవారి అలంకారాలు భక్తులకు దర్శనం ఇస్తారు.

# బతుకమ్మ పండుగ ప్రతి తెలుగు మహిళ గౌరవానికి ప్రతీక...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధ)** చుంచుపల్లి, సెప్టెంబర్ 22:మండల పరిధిలోని బాబు క్యాంపులో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా కూసన వీరభద్రం మాట్లాడుతూ "సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా నిలిచిన బతుకమ్మ పండుగ ప్రతి తెలుగు మహిళ గౌరవానికి ప్రతీక. ఈ పండుగలో సామాజిక సౌహార్దం, కుటుంబ బంధాలు మరింత బలపడతాయి" అని పేర్కొన్నారు. అనంతరం ఆయన స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో కూసన వీరభద్రం దంపతులతో పాటు వారి కుమారుడు, కోడలు కూడా పాల్గొని కుటుంబ సమేతంగా బతుకమ్మ పండుగ సాంప్రదాయాలను ఆచరించారు. ఈ వేడుకలో గ్రామ మహిళలు, పెద్ద సంఖ్యలో యువతులు పాల్గొని పూలతో అలంకరించిన బతుకమ్మలను నృత్యాలతో, గానాలతో అలరించారు.బాబు క్యాంపులో జరిగిన ఈ బతుకమ్మ సంబరాలు సాంప్రదాయ వైభవంతో పాటు కుటుంబ ఆనందానికి ప్రతీకగా నిలిచా యి.

# తిట్ల శాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించిన బత్తుల వీరయ్య



**భద్రాది కొత్త జిల్లా సెప్టెంబర్ 22 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామంలో తిట్ల భాస్కర్ తల్లి తిట్ల శాంతమ్మ గారి దినదశ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య హాజరై శాంతమ్మ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.తన తల్లిని కోల్పోయిన టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తిట్ల భాస్కర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "శాంతమ్మ మృతి ఎంతో బాధాకరమైన విషయం, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని బత్తుల వీరయ్య అన్నారు.ఇక శాంతమ్మ మృతికి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు రాఘవేంద్రరావు ఇప్పటికే సంతాపం ప్రకటించిన సంగతి తెలిసిందే.దినదశ కార్యక్రమంలో కత్తి బాలకృష్ణ, తిట్ల వరయ్య, యేసు రత్నం, చిట్టిబాబు, గోరంట్ల అనిల్ తదితరులు పాల్గొని శాంతమ్మకు నివాళులర్పించారు.

# కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాల్వంచ రైతులకు భోజన సదుపాయ కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి )** యూరియా బస్తాల కోసం పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్దకు వచ్చే రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతులకు భోజన వసతి కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాల్వంచ పట్టణంలోని శ్రీ లక్ష్మీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము రైతుల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. భోజనాలు చేయడానికి వచ్చినటువంటి రైతులకు పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గల దివ్యశ్రీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ యజమాని తోట సతీష్ ఉచితంగా మినరల్ వాటర్ ను సప్లై చేశారు.ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్దకు దూర ప్రాంతాల నుండి రైతులు యూరియా కోసం వచ్చి మంచినీళ్లు లేక, మధ్యాహ్నం భోజనం లేక ఇబ్బంది పడుతుండటం చూసి కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడిగా ఉన్న తనకు సొసైటీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు ఏదైనా సహాయం చేయాలనె ఉద్దేశంతో గత వారం రోజులుగా మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని కల్పించానని, గత వారం రోజులుగా రైతులకు భోజనం అందించడం తనకు చాలా సంతృప్తిగా ఉన్నదని, ఆరుగాలం కష్టపడి రైతులు ధాన్యం పండించి మన కడుపు నింపుతున్నారని అలాంటి రైతన్న ఆకలితో అలమటిస్తే చూడలేకపోయానని అందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశానని అన్నారు.గత వారం రోజులుగా తాను చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసి ఈరోజు పాల్వంచ పట్టణంలోని శ్రీ లక్ష్మీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు భోజన కార్యక్రమంలో తాను పాలుపంచుకుంటానని ఈరోజు భోజనాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పాడని అందుకు తాను సరే అనడంతో ఈరోజు రైతులకు భోజనాన్ని ఆయన సమకూర్చారని రైతన్నలు ఇబ్బంది పడుతున్నారని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భోజనం అందించినటువంటి పసుమర్తి రాము గారికి రైతుల తరఫున పాల్వంచ సొసైటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో రైతులు ఎక్కడైనా ఇబ్బంది పడితే సమాజంలోని మనలాంటివారు ముందుకు వచ్చి వారిని ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారుమూళ్ల కిరణ్, పూజాల ప్రసాద్, కొట్టె రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, గోవాడ గుణ గోవాడ చరిత్, కుంపటి శివ, కూరెల్లి మురళి మోహన్, యాకూబ్, పాండు, ఆదిల్, ఆలీ, చంటి, తోట సతీష్, ప్రణయ్, లక్ష్మణ్, పమ్మి సాయి, అల్లి సాయి, బాలు, రాజు, కోడి జస్వంత్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలలో పౌష్టికాహార ఆవశ్యకత,ఆరోగ్య భద్రత అవసరంపై ఎఫర్ట్ అవగాహన సదస్సు





**భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, సెప్టెంబర్ 22. మన వార్త ప్రతినిధి.**

**-గర్భిణీలకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించుటే లక్ష్యం - సి.డి.పి.ఒ. జ్యోతి**

**-శరీరక మరియు మానసిక ఆరోగ్యం చాలా అవసరం, వ్యాధులకు చికిత్స అవసరం - మెడికల్ ఆఫసర్ రేణుక**

స్థానిక దుమ్ముగూడెం మండలం మహాదేవపురం, రైతువేదిక నందు ఎఫర్ట్- క్రై సంస్థల ఆధ్వర్యంలో గర్భిణీలు చిన్నారులలో పౌష్టికాహారం మరియు ఆరోగ్యం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇందులో చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జ్యోతి, మెడికల్ ఆఫీసర్ రేణుక రెడ్డి, సంస్థ డైరెక్టర్ విజయ కుమార్ కమ్యూనిటీకి అవగాహన కల్పించారు. సి.డి.పి.ఒ. జ్యోతి తెలియజేస్తూ, ఆరోగ్యకర భవిష్యత్తుకు కీలకం ప్రతి గర్భిణీ ఆరోగ్యం, ఆ గర్భంలో పెరుగుతున్న శిశువు భవిష్యత్తును నిర్ణయిస్తుంది. గర్భధారణ సమయంలో తగిన పౌష్టికాహారం తీసుకోవడం తల్లి శరీరానికి శక్తిని అందించడంతోపాటు, శిశువు సక్రమంగా ఎదగడానికి అత్యంత అవసరం. ఇక్కడ కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ పోషకాహార లోపం పెద్ద సమస్యగానే ఉంది. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, చిన్నారులకు ఉచితంగా పోషకాహారం అందిస్తూనే ఉంది. గర్భిణీలు పచ్చి కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, పప్పులు, ఆకుకూరలు, వేరుశెనగ, నువ్వులు వంటి ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవాలంటూ మరియు, ఎఫర్ట్ సంస్థ ఈ మండలంలో పౌష్టికాహారం మరియు ఆరోగ్యం మీద పని చేస్తూ వారు అదనపు ఆహారం అందిస్తున్నారు. సంస్థ ఇక్కడ కమ్యూనిటీకి చాలా సహాయ సహారాలు అందిస్తున్నదని అభినందించారు.ఎఫర్ట్ సంస్థ కృషి స్వాగతించతగినదని, వారు ముఖ్యంగా గర్భిణీ లు చిన్నపిల్లలు గురించి కృషిచేయుట బాగున్నది. ఆహారంలో ముఖ్యంగా ప్రోటీన్, ఇనుము, ఫోలిక్ ఆమ్లం, విటమిన్లు, కైల్షియం వంటి పదార్థాలు తగిన మోతాదులో లభించకపోతే రక్తహీనత, బరువు తక్కువగా ఉండడం, అపస్మారాలు వంటి ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువ. శిశువు జన్మతా బరువు తగ్గిపోవడం, ఎదుగుదలలో లోపాలు కనిపించడం కూడా పోషకాహార లోపం కారణంగానే జరుగుతున్నాయి. ప్రభుత్వ పథకాలు మరియు సదుపాయాలను వినియోగించుకునే విషయంలో అవగాహన పెరగడం ముఖ్యం. "గర్భిణీ స్త్రీల పౌష్టికాహారం నిర్లక్ష్యం చేయరానిది. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన శిశువు పుడతాడు. ఇంకా అవగాహన తక్కువగా ఉంది. అందుకే ఎఫర్ట్ సంస్థ తల్లులకు అవగాహన కల్పించుట జరుగుతుంది అని మెడికల్ ఆఫీసర్ రేణుక రెడ్డి, తెలియజేశారు.ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ విజయ కుమార్, దుమ్ముగూడెం మండలం నందు 44 ఆవాశాలలో సంస్థ చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థతో కలసి పనిచేస్తుందని, ఇక్కడ గర్భిణీలు చిన్న పిల్లలలో పౌష్టికాహార లోపంతో ఉండకూడదు అని మొదటి 1000 రోజులు చాలా ముఖ్యం కావున 5 అంగనవాడి కేంద్రలలో కిచెన్ గార్డెన్ మరియు ప్రోటీన్ గార్డెన్ ద్వారా వచ్చిన దిగుబడిని అదే అంగనవాడి కేంద్రంలో ఉన్న వారికి అందిస్తామని, కొన్ని అంగనవాడి కేంద్రాలలో సాంప్రదాయ చిరుధాన్యలతో లడ్డులు తయారు చేసి అందిస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సి. డి. పి. ఓ. జ్యోతి, మెడికల్ ఆఫీసర్ రేణుక రెడ్డి, సంస్థ డైరెక్టర్ విజయ కుమార్, సూపర్వైజర్లు సుశీల, రాజేశ్వరి, సహానా, సంస్థ సిబ్బంది సురేష్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ రావు, గోపి, నరసింహా, లీల, మౌనిక, లావణ్య, హెల్త్ సిబ్బంది, అంగనవాడి సిబ్బంది మరియు కమ్యూనిటీ పాల్గొన్నారు.

## కుమారుడి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఇంఛార్జ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి తన కుమారుడు కర్నే రణధీర్ చంద్ర 9వ పుట్టినరోజు సందర్భంగా ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మగా నిలిచే రక్తదానం చేశారు.ప్రాణాలను కాపాడే పుణ్యకార్యం సాధారణంగా పుట్టినరోజులను ఘనంగా వేడుక చేసుకునే బదులు, సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాన్ని ఎంచుకోవడం విశేషం. తన కుమారుడి జన్మదినం జీవితానికి వెలుగునిచ్చేలా ఉండాలని సంకల్పించి, రక్తదానం చేయడం ద్వారా కర్నే మురళి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## బతుకమ్మ వేడుకలకు వెలుగులు నింపిన కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు



**-కందికట్కూర్‌లో 100 వీధి దీపాలు,4 హెవీ లైట్లు...**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి)టీ** ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి శ్రీనివాస్ కందికట్కూర్ గ్రామానికి సుమారు 100 వీధి దీపాలను,4 హెవీ లైట్ల ను సోమవారం గ్రామనికి వితరణ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నదే తన ఉద్దేశమని అన్నారు.గ్రామం మొదలయినా చోటు నుంచి మానేరు నది వరకు ఈ లైటింగ్ వ్యవస్థ ఉంటుందని అన్నారు.మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజలకు సేవ చేయడమే తన బాధ్యత గా భావిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్ గౌడ్ సీనియర్ నాయకులు రోషల్ గౌడ్,కాంగ్రెస్ నేతలు వెలిశాల శ్రీనివాస్,దొమ్మాట్టి భాగ్య దేవవ్వ లక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి వేడుకల్లో తొలి రోజు



**కొండగట్టు ,సెప్టెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)** ఈరోజు దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభమై భక్తులు ఘటస్థాపన కాలుష్య ప్రతిష్ట నిర్వహించి అమ్మవారి మొదటి స్వరూపమైన శైలపుత్రి దేవిని భక్తిశ్రద్ధలతో ఆహ్వానించి పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరి కుటుంబాలు ఆరోగ్యం సుఖశాంతులతో విరాజిల్లాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ తొమ్మిది రోజులు అమ్మ వారిని వివిధ అవతారాల్లో కొలుచుకునే అద్భుతమైన సంప్రదాయాన్ని పాటించడం చాలా సంతోషమని, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అని భక్తులు కొనియాడారు.

## దాచారం ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**-సన్మానం చేసిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్..**



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీను సార్,మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్ సార్‌లకు గ్రామస్తులు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు.ఉపాధ్యాయుల కృషి,విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో వారి పాత్రను ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం..



**-రంగా రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి..**

**చేవెళ్ల నియోజకవర్గం సెప్టెంబర్ 22: మన వార్త ప్రతినిధి** సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తన నివాసంలో టీయూడబ్ల్యూజేఎఫ్ మూడవ మహాసభ వాల్ పోస్టర్ ను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం చేవెళ్ల డివిజన్ జర్నలిస్టులకు ప్రమాద బీమాకు ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో జర్నలిస్టులది కీలక పాత్ర అన్నారు. వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి గైరాజరైన పలు శాఖల అధికారులు



**నార్సింగి సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం ఈ వారం కూడా జరిగింది. ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావలసిన 14 శాఖల అధికారులు, తహశీల్దార్ ఎంపీడీవో, ఎస్సై, మండల విద్యాధికారి, మండల వ్యవసాయ అధికారి, మండల వైద్యది అధికారి, పశు వైద్యాధికారి, ఐకెపి, మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీరాజ్ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, ఐసిడిఎస్ సూపర్వైజర్ తప్పకుండా హాజరు కావాల్సి ఉండగా జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి తహశీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీవో ఆనంద్, ఇంచార్జి ఏ.పీ.ఎం శ్రీనివాస్, ఇరిగేషన్ ఏ.ఈ సాయి కిరణ్, ఏఎస్ఐ మిస్బాఉద్దీన్ లు మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు ప్రజావాణి కి గైర్హాజరయ్యారు. ప్రజల సమస్యలు తీర్చేందుకు సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మొదటగా ప్రతి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తూ, అనంతరం ప్రజలకు మరింత సౌకర్యం కలిగేలా జిల్లా కలెక్టర్ల ను ఆదేశించి, ప్రతి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగేలా ఆదేశించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను పెడచెవిన పెడుతూ కొందరు అధికారులు తమ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజావాణి లో దరఖాస్తు చేసుకోవాల్సిన వారు మళ్ళీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పోవలసి వస్తుందని, గత తహశీల్దార్ షేక్ కరీం అన్ని శాఖల అధికారులు ప్రజా వాణి కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఎన్నో సార్లు చెప్పిన అధికారులలో మార్పు రాలేదు. ఈ సోమవారం జరిగిన ప్రజా వాణి కార్యక్రమానికి అధికారుల గైర్హాజరు పై తహశీల్దార్ గ్రేస్ బాయి ను వివరణ కోరగా ప్రతి సోమవారం జరిగే ప్రజా వాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల అధికారులు తప్పకుండా హాజరు కావాల్సి ఉన్నా కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరు అతున్నారని అన్నారు. మిగతా అధికారులు తాము క్షేత్ర స్థాయి పర్యటన, ఇతరత్రా పనులలో లో ఉన్నామని అంటున్నారని, ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలు, ఇతరత్రా పనులు మిగతా రోజులలో చూసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం పై అధికారుల నిర్లక్ష్యం సహించబోమని, ఇకపై తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు, గైరాజరైన అధికారులపై జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు, ప్రజావాణిక అధికారుల గైరాజలపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ఏ సమస్యలు ఉన్న మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు చేసుకోవాలని జిల్లా అధికారులు సూచిస్తున్న ఇక్కడ అధికారులు కావడంతో ఎక్కడికి వెళ్లాలో అర్థంకాని పరిస్థితిలో ఇక్కడి ప్రజలు ఉన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మండల అధికారులు అందరు కూడా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## కొత్తగూడెం అల్లపల్లి మండలం ముత్తాపురం గ్రామంలో గ్రామ స్వరాజ్య

## సమస్థ ఆధ్వర్యంలో కుట్టు యంత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది

**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మన వార్తా ప్రతినిధి సెప్టెంబర్ 22:** గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.కర్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పెండకట్ల పాపారావు, కాంగ్రెస్ నాయకుడు వూకే యెర్రయ్య, గ్రామ సర్పంచ్ పుసం రాంబాబు హాజరై, మహిళలకు యంత్రాలను అందజేశారు.గ్రామ స్వరాజ్య సమస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ దీకొండ దుశ్యంత్ కుమార్ మాట్లాడుతూ 'మా సమస్థ ప్రధాన లక్ష్యం గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత. ఆ దిశగా మహిళలకు సబ్సిడీ రేటుతో కుట్టు యంత్రాలను అందించడం జరుగుతోంది. అదేవిధంగా 30 రోజులపాటు ఉచిత శిక్షణ, అనంతరం సర్టిఫికేట్, మార్కెట్ లింకేజీ, చివరకు 100% ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రణాళిక రూపొందించాం. ఈ గ్రామంలోనే శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. రాబోయే రోజుల్లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి. ప్రతి మహిళ ఆర్థికంగా బలపడితే కుటుంబం బలపడుతుంది, అదే సమాజ అభివృద్ధికి మార్గం అవుతుంది" అని తెలిపారు.గ్రామ స్వరాజ్య సమస్థ అధ్యక్షుడు డాక్టర్ పప్పుల సుధాకర్ వ్యక్తిగత కారణాల వల్ల హాజరుకాలేకపోయినా, ఆయన విశన్, మార్గదర్శకత్వం, అలాగే అచంచలమైన మద్దతే ఈ ప్రాజెక్ట్ విజయానికి మూలం అని ప్రాజెక్ట్ డైరెక్టర్ గుర్తు చేశారు. కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామ స్వరాజ్య సమస్థ సిబ్బంది, అకౌంటెంట్ నామ రత్నాకుమారి, ఫీల్డ్ కోఆర్డినేటర్లు బట్టూ బాబురావు, రెగల్ల రవి, తోలం లక్ష్మీనారాయణ, పెనక శివ, పెండకట్ల హరికృష్ణ కీలకపాత్ర పోషించారు.కుట్టు యంత్రాలు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ. యంత్రాలు తమ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయని, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు.

## దసరా కానుకగా ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన ఎంఆర్పీఎస్ నేతలు



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 22 (మనవార్త ప్రతినిధి):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇల్లంతకుంట గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి నాలుగేళ్లు గడుస్తున్నప్పటికీ,ఇప్పటికీ లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా,కనీస సౌకర్యాలు కల్పించి ఇళ్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన మండిపడ్డారు.గత ప్రభుత్వంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల సమక్షంలో 40 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారని గుర్తు చేశారు.ప్రస్తుతం అద్దె ఇళ్లలో ఉంటూ నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున,దసరా కానుకగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాకేష్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల యువజన సంఘాల జేఏసీ అధ్యక్షులు మామిడి విజయ్,బహుజన ఉద్యమకారులు ఏనుగుల లింగన్న,దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలి



**-జిల్లా కళాశాల విద్యాధికారి మాధవి...**

**రామాయంపేట సెప్టెంబర్ 22:( మన వార్త ప్రతినిధి)** రామయంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంపు కోసం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి సూచించారు. సోమవారం ఆమె కళాశాలను సందర్శించి కళాశాల రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరుకావాలని, వారికి ఫేస్ రికగ్నైజేషన్ సిస్టమ్ ద్వారా అటెండెన్స్ నమోదు చేస్తున్నామని తెలిపారు. కళాశాలకు రాని విద్యార్థులను తరగతులకు హాజరయ్యేలా చేయాలని, ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధ్యాపకులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన అందించాలన్నారు. అడ్మిషన్ ప్రక్రియ పూర్తయిన దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని, సైన్స్ విద్యార్థులకు తప్పనిసరిగా ప్రాక్టికల్స్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళ ఆత్మహత్య పై విచారణ చేపట్టిన డిఎస్పి నరేందర్ గౌడ్




**చేగుంట సెప్టెంబర్ 22( మన వార్త (ప్రతినిధి)** పంచాయతి కార్యదర్శి వేధింపులతో దళిత మహిళ ఆత్మహత్య చెసుకున్న సంఘటన పై తూప్రాన్ డిఎస్పి విచారణ చేశారు. చేగుంట మండలం పొలంపల్లి గ్రామం లో సోమవారంనాడు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు పై విచారణ నిర్వహించారు. ముందుగా ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీ భర్త అంజయ్య ను విచారించారు. అనంతరం సాక్షులను నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీకి వెళ్ళి పంచాయతి కార్యదర్శి కాళ్ళు మొక్కించుకున్న సంఘటన పై విచారించారు. లక్ష్మీ ఆత్మహత్య చేసుకున్న చెరువు వద్ద సంఘటన స్ధలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఐ చైతన్యకుమార్ రెడ్డి, దళిత సంఘం నాయకుడు కొండిస్వామి, లక్ష్మణ్, మల్లేష్, రాజు, దుర్గయ్య, స్వామి, రమేష్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఆర్జీలను త్వరగా పరిష్కరించండి

**–అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి...**



**హనుమకొండ సెప్టెంబర్ 22(మనవార్త ప్రతినిధి ):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 157 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమాత కలశ ప్రతిష్టాపన



**నిజాంపేట సెప్టెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ శ్రీ తిరుమల స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో దుర్గామాత కలశ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పురోహితులు వెంకటరమణ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రుల సందర్భంగా మొదటిరోజు కలశం ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టి తొమ్మిది రోజులపాటు పూజల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్, కాకి రాజయ్య, సంగెపు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్లు హర్షం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి ):** ఎల్ఐసి పాలసీదారులకు ఈనెల 22 నుండి జీఎస్టీ తొలగించినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు లీయాపి హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు అన్నారు. సోమవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ లేఖ గణేష్ గుంతేటి సమక్షంలో లియాఫీ జమ్మికుంట, హుజురాబాద్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొకిరాల సంపత్ రావు,మునిగాల సమ్మారావు లు కేక్ కట్ చేసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య 1964 ఏర్పడిందన్నారు. భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వము ఇన్సూరెన్స్ ప్రీమియంపై జిఎస్టి ఎంతో సంతోషకరమన్నారు. దీంతో పాలసీదారులకు కొంత మేలు జరుగుతుందన్నారు. 19 మార్చి 2025న న్యూఢిల్లీలోని రాంలీల మైదానంలో ఇట్టి విషయంపై ధర్నా చేయడం జరిగిందన్నారు. మన లియాఫీ తరపున 545 ఎంపీలకు ,245 రాజ్యసభ సభ్యులకు ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ రద్దు కొరకు మెయిల్ పెట్టడం జరిగిందన్నారు. ఇన్ని రోజులకు ఎల్ఐసి ఏజెంట్లు పోరాటం చేసినందుకు ఫలితం దక్కిందన్నారు. కాబట్టి ఇట్టి విషయాన్ని పాలసీదారులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అధికారులు రేణుక, రామనాథంలియాఫీ హుజురాబాద్ జమ్మికుంట కోశాధికారి గంటా సంపత్, నాయకులు ఏ బూసి శ్రీనివాస్, దొమ్మాటి రాజమల్లు, ఎలుకపల్లి రాజేష్, ఎర్రబాటి శ్రీనివాస్, రాజేందర్, ఒగ్గు రమేష్, నగేష్, రాంబాబు, మారెల్లి శ్రీనివాస్, సాగర్ల మమత, పంజాల తిరుపతి, యెబుషి సందీప్, మంచి కట్ల రాజేందర్, శాంతా చారి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

**–ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచనలు..**




**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 21 (ప్రభ న్యూస్ ప్రతినిధి ):** ఇల్లంతకుంట మండలంలోని దుర్గామాత మండపాలను ఏర్పాటు చేసేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా **https://policeportal.tspolice.gov.in/index.htm** ఈ లింకులో కమిటీ వివరాలను నమోదు చేసి,ఒక కాపీ ప్రింట్ తీసి స్థానిక పోలీస్ స్టేషన్‌కి అందజేయాలని ఆయన అన్నారు. అప్లికేషన్లలో సూచించిన నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని,ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా రెండు స్పీకర్ బాక్సుల వరకు మాత్రమే వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.

## అల్వాల్‌లో సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీసుల ఘన సత్కారం




**అల్వాల్, మేడ్చల్ జిల్లా సెప్టెంబర్ 22 మన వార్త** : అల్వాల్ పరిధిలో పనిచేస్తున్న సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు అధికారులను ఘనంగా సత్కరించారు. ఇటీవల అల్వాల్ ప్రాంతంలో జరిగిన సెంట్రింగ్ సామగ్రి దొంగతనం కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి, నిందితులను అదుపులోకి తీసుకోవడంతో ఈ సత్కారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అల్వాల్ సీఐ ప్రసాంత్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ తిమ్మప్పలకు శాలువాలు కప్పి, స్మారక చిహ్నాలు అందజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సమస్యలను పోలీసులు ఎల్లప్పుడూ అర్థం చేసుకుని వెంటనే స్పందిస్తున్నారు. ఇటీవల జరిగిన దొంగతనం ఘటనలో పోలీసుల అప్రమత్తత వలన మేము పెద్ద నష్టాన్ని తప్పించుకోగలిగాము అని అసోసియేషన్ అధ్యక్షుడు జి.వై. కృష్ణ తెలిపారు. అధికారుల సూచనలు ఈ కార్యక్రమంలో మాట్లాడిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ పని పూర్తయిన వెంటనే తమ సామగ్రిని సురక్షిత ప్రదేశంలో ఉంచుకోవాలి. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే దొంగలకు అవకాశాలు లభిస్తాయి. అలాంటి పరిస్థితులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. అదేవిధంగా సీఐ ప్రసాంత్ స్క్రాప్ షాప్ యజమానులు కూడా అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా దొంగిలించిన సెంట్రింగ్ డబ్బాలు లేదా ఇనుము సామగ్రి అమ్మడానికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇలాంటి అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. కార్యక్రమంలో పీసీ (క్రైమ్) ఆంజనేయులు కూడా పాల్గొన్నారు. ఆయన సెంట్రింగ్ కాంట్రాక్టర్స్‌తో మాట్లాడుతూ భవిష్యత్తులోనూ పోలీసులతో సమన్వయం కొనసాగించాలని, ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు జి.వై. కృష్ణ మాట్లాడుతూ.మా సమస్యలను పోలీసులకు తెలియజేస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధంగా మా అసోసియేషన్ సభ్యులకు రక్షణ కల్పిస్తున్నందుకు సీఐ ప్రసాంత్ డి.ఐ. తిమ్మప్ప కి ప్రత్యేక ధన్యవాదాలు” అని అన్నారు. హాజరైన అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్. కృష్ణ, వైస్ చైర్మన్ జె. మల్లేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ ఆర్. నర్సింహులు, బి. శివకుమార్ ముదిరాజ్, పి. రాజు రావు, పొన్నాల మల్లేష్, ఎం. శ్రీనివాస్, సి.ఎం. శ్రీనివాస్ రెడ్డి, పి. చంద్రశేఖర్, డి. శ్రీరాములు, బి. శేఖర్, ఎండి. ఖదీర్ పాషా, కే. వెంకటేష్, వై. శ్రీను, బి. రవీందర్, జి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ. సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ ఐక్యతతో ముందుకు సాగాలి. ఇలాంటి దొంగతనాలను అరికట్టడంలో పోలీసులకు పూర్తి సహకారం అందిస్తాము. భవిష్యత్తులో కూడా సామాజిక కార్యక్రమాలు, సభ్యుల సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తాము అని వెల్లడించారు.

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**హనుమకొండ సెప్టెంబర్ 22(మనవార్త ప్రతినిధి)**:అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ హన్మకొండ జిల్లా కమిటీ వారి అధ్వర్యములో అయ్యప్ప స్వామి వారి ఉత్తరా నక్షత్ర జన్మదినం సందర్భంగా కేయు కూడలి లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కార్పొరేటర్ శ్రీ సిరంగి సునిల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి కంకటి సాగర్ గౌడ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బయన సంతోష్ కుమార్,కార్యదర్శి పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, ట్రెసరర్ సుధర్షన్, పిఆర్ఓ గంగారపు బాలరాజు, వాలంటరీ కమాండెంట్ అగపాటి అజయ్ కుమార్ గౌడ్,కొంద శ్రీనివాస్,జితేందర్ గురుస్వామి, దుశెట్టి భాస్కర్ స్వామీ,ప్రమోద్, ఆగపాటి మనిందర్,ఆచర్యా వెంకటేశ్వర్లు గురుస్వామి,ఈసీ సభ్యులు మరియు అయ్యప్ప భక్తులు తధితరులు పాల్గొన్నారు.

## మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిని సన్మానం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి ):** మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రబెల్లి సంపత్ రావు ను సోమవారం జమ్మికుంట మండలంలోని యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ నాయకుడు లకిడే రాజు మాట్లాడుతూ జమ్మికుంట ప్రాంతానికి చెందిన సంపత్ రావు కు మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం సంతోషకరమని అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల కోసం, యువతకు అన్ని విధాలుగా అండగా ఉండే సంపత్ రావు ను జిల్లా అధ్యక్షుడిగా నియమించడం వలన జిల్లాలో కబడ్డీకి పూర్వ వైభవం తీసుకువస్తాడని తెలిపారు. అతని నాయకత్వంలో యువకులు ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారవుతారని రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు గడ్డం శ్రివర్ష,రేవెల్లి బాలు,హరికృష్ణ,విష్ణు,శ్రీనివాస్,గణేష్ మరియు బిజెపి నాయకులు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి, మోడెమ్ రాజు, గర్రెపెల్లి నిరుపమ, బుర్గుపల్లి రాము, రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం ఆస్పత్రిలో జ్యోతిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**హనుమకొండ సెప్టెంబర్ 22(మనవార్త ప్రతినిధి)**:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని అయోధ్య పురానికి చెందిన ఇలాసారపు జ్యోతి ఈ నెల 17న తీవ్ర జ్వరంతో ఎంజీఎం ఆస్పత్రిలో చేరికైంది. చికిత్స నిర్వహించిన వైద్యులు రక్తం ఎక్కించాల్సిందిగా సూచించారు ఈ క్రమంలో జ్యోతి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. రక్తం తక్కువగా ఉండడం రక్త కణాల సంఖ్య పడిపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎక్కించాలని జ్యోతి బంధువులకు సూచించారు. ఎంజీఎం ఆస్పత్రిలోని



రక్త నిధి నుండి రక్తాన్ని తీసుకురాగా ఓ పాజిటివ్ కు బదులుగా వైద్యులు బి పాజిటివ్ ఎక్కించారు అనే విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతుండంగా ఆమెను పరామర్శించగా ప్రస్తుతం జ్యోతి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరింత మెరుగైన వైద్యం అందించడం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించాలని వైద్యులను కోరి వెంటనే నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి తక్షణమే నిమ్స్ ఆసుపత్రికి పంపించాలని వైద్యులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వైద్యుల పై చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎంజీఎం ఆర్ ఎం ఓ అశ్విన్,వైద్యులు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి,ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి,హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్,గడ్డం అరుణ్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరం పై దాడి




**గంభీరావుపేట సెప్టెంబర్ 22 మన వార్త ప్రతినిధి..**గజ సింగవరం గ్రామంలో ముచ్చ లక్ష్మయ్య, ముచ్చ సరోజను అను వారు గజ సింగవరం గ్రామ శివారులో ఒక గుడిసెలో గుడుంబా కాస్తున్నారు అని నమ్మదగిన సమాచారం రాగా ఎస్సైతన సిబ్బందితో దాడి చేయగా గుడిసెలో లక్ష్మయ్య ,సరోజన గుడుంబాకాస్తూ దొరికినారు వారి వద్ద రెండు లీటర్ల నాటు సారాను మరియు 20 లీటర్ల బెల్లం పానకం, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయనైనదని ఇట్టి దాడిలో ఎస్సై పి.అనిల్ కుమార్ మరియు సిబ్బంది బాలశ్రీనివాస్, అనిల్, సాయి రామకృష్ణ, వెంకటేష్, వేణు లు పాల్గొన్నారు అని ఎస్సైగంభీరావు పేట ఒక ప్రకటనలోహాతెలిపారు

## శరన్నవరాత్రి ఉత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని,ఎంపీ కావ్య



**హనుమకొండ సెప్టెంబర్ 22(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి మరియు అల్లుడు విష్ణు వర్ధన్ రెడ్డి కుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారిని,వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఆయా ఆలయాల్లో జ్యోతి వెలిగించి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు.వేయి స్తంభాల దేవాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని,నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మవారి ఉత్సవాలకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో లేని విధంగా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ వేడుకల్లో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు,అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ. ఎల్. మధుబాబు కి ఘన సన్మానం



**తిరుమలగిరి, సికింద్రాబాద్ సెప్టెంబర్ 22 మన వార్త :** తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ ఎల్. మధుబాబు ఇటీవల చిలకలగూడ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్‌గా బదిలీ కావడంతో, ఆయనకు వీడ్కోలు సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో జరిగింది.కార్యక్రమంలో అదనపు ఇన్స్పెక్టర్ పరదేశి జాన్, ఎస్ఐలు శ్రీధర్ రెడ్డి, యుగేందర్, మారుతి, ఏఎస్ఐలు రెడ్డి నాయక్, జైకిషన్, హెడ్ కానిస్టేబుళ్లు దేను, ప్రకాష్ సహా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది మాట్లాడుతూ. సీఐ.ఎల్. మధుబాబు తన సేవా కాలంలో సహచరులను స్నేహితుల్లా చూసుకున్నారు. ఆయన బృందాన్ని ఒక కుటుంబంలా కాపాడారు. ఎక్కడ పనిచేసినా ఆయనకు దేవుని ఆశీస్సులు తోడుగా ఉండాలని, విజయాలు వరించాలనీ మనసారా కోరుకుంటున్నాం" అని భావోద్వేగంగా తెలిపారు.తిరుమలగిరి పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు కూడా సీఐ మధుబాబు కృషిని గుర్తు చేసుకుంటూ, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పశువుపై అత్యాచారం విచారణ చేపట్టిన పోలీసులు...



**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి)** పశువుల పాకలో కట్టేసిన పశువుపై ఓ వ్యక్తి అత్యాచారం చేసిన సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది, ఈ విషయం అంత సీసీ కెమెరాలో రికార్డు కావడంతో సంబంధిత సీసీ ఫుటేజ్ ను సిద్ధిరాములు పోలీసులకు చూపించి ఫిర్యాదు చేశారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్జాపల్లి గ్రామానికి చెందిన సిద్ధిరాములు తన పశువులను గ్రామ శివారులోని పశువుల పాక లో పశువులను రోజు మాదిరిగా కట్టివేశాడు, గ్రామ శివారులోని ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు రోహిత్ పశువుల పాక వద్దకు వెళ్లి సంవత్సరంలోపు గల దూడపై అత్యాచారానికి పాల్పడ్డారు, సిద్ధ రాములు ఫిర్యాదు మేరకు ఎస్ఐ నారాయణ గౌడ్ పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే మేడారంలో అడుగు పెట్టాలి




**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...**

**హనుమకొండ సెప్టెంబర్ 22(మనవార్త ప్రతినిధి ):**హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రేపు మేడారం పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నట్టు కాంగ్రెస్ ప్రకటించింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే మేడారంలో అడుగుపెట్టాలి.ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టితో ముగ్గురు మంత్రులు బతుకమ్మను అవమానపరిచారు.సమ్మక్క సారలమ్మ ప్రతిరూపాలైన మహిళల సాక్షిగా బతుకమ్మను అవమానపరిచారు.సద్దుల బతుకమ్మ, సజ్జల బతుకమ్మ అని మంత్రులు మాట్లాడారు.6 గ్యారెంటీలు,రేవంత్ రెడ్డి పాటలు వేసి బతుకమ్మను వేలాది ఆడబిడ్డల సాక్షిగా అవమానపరిచారు.తెలంగాణ ఉద్యమంలో.రాష్ట్ర సాధనలో స్ఫూర్తినిచ్చిన బతుకమ్మను అవమానపరిచిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు క్షమాపణ చెప్పాలి.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇవాళ 250 చోట్ల యూరియా కోసం క్యూలైన్లలో నిలబడ్డారు.కాంగ్రెస్ పరిపక్వత లేని విధానాల వల్ల యూరియా కోసం వృద్దులు, మహిళలు చంటి బిడ్డలతో ఎదురు చూస్తున్నారు.ఇవాళ ఒక్కరోజే లక్షన్నర పైచిలుకు మంది రైతులు యూరియా కోసం బారులు తీరారు.సకాలంలో యూరియా అందించాక పంటలు ఎర్రబారాయి. పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది.లక్షా 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని ప్రభుత్వం చెప్తోంది.మీ ప్రమాణం విఫలం అయింది.మీ హామీలు అమలు కాలేదు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇంకా రూ.275 కోట్ల పంట బోనస్ పెండింగ్ లో ఉంది.రుణ మాఫీ 46 శాతం మించలేదు.రేవంత్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలి.రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అయింది.స్వతంత్రం వచ్చినప్పటి నుంచి లేని యూరియా కోసం ఎప్పుడూ రైతులు ఇంత ఇబ్బంది పడలేదు.రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద వేసిన ఓట్లు.సెంటిమెంట్ తో రాష్ట్రంలో అశాంతి నెలకొంది.ఓట్ల కోసం నిలబడే క్యూ లైన్లను తలపించేలా యూరియా క్యూ లైన్ లు ఉంటున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి లేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ప్రాంత ప్రజలు తీర్పు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేలా ఇస్తారు.దేవాదుల ఫేజ్ 3లో భాగంగా రామప్పను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేశారు.రామప్ప లక్నవరం నుంచి జంపన్న వాగుకు గోదావరి నీళ్లు ఇచ్చేలా ప్రణాళిక చేశారు.రామప్ప లక్నవరం ప్రాజెక్టు మీద రేవంత్ రెడ్డి రివ్యూ చేసి స్పష్టమైన ప్రకటన చేయాలి.రాబోయే జాతరకు గోదావరి జలాలు జంపన్న వాగు ద్వారా మేడారం జాతరకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.సమావేశంలో రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు,మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, సల్వాజీ రవీందర్ రావు, రెంటాల కేశవ రెడ్డి, శరత్ చంద్ర, సారయ్య, పెరికారి శ్రీధర్, చాగంటి రమేష్,గౌస్ , దేవమ్మ, సారిక తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి మహోత్సవాలు




**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 22. మన వార్త ప్రతినిధి ( టి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం)** శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే శరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి మహోత్సవాలు ఈ నెల 23 నుండి ప్రారంభమై అక్టోబర్ రెండు వరకూ జరుగుతాయని రామాలయం కార్యనిర్వహణాధికారి కె. దామోదర రావు వెల్లడించారు. చిత్రకూట మండపం వేదికగా జరిగే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 23 నుంచి ఒకటవ తేదీ వరకూ అమ్మవారు ఆదిలక్ష్మి, సంతాన లక్ష్మి, గజలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విజయలక్ష్మి, ఐశ్వర్యలక్ష్మి, వీరలక్ష్మి, మహాలక్ష్మి ఇలా రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 23 నుండి రెండవ తేదీ వరకూ శ్రీ రామాయణ మహా పారాయణ మహోత్సవాలూ జరుగనున్నాయి. అక్టోబర్ రెండున విజయదశమి పండుగ రోజున ఉదయం 11.30 ని.లకి (శ్రీ రామాయణ పారాయణ సమాప్తి సందర్భంగా) చిత్రకూట మండపం లో శ్రీ రామ మహా పట్టాభిషేకం నిర్వహించనున్నారు. దసరా మండపంలో విజయోత్సవం (శమీపూజ), శ్రీ రామ లీలా మహోత్సవం వేడుకగా జరుగనున్నట్లు ఈఓ తెలిపారు. అలాగే శాశ్వత ఉభయ దాతల గోత్ర నామాలతో ప్రతీ ఏడాదిలా ఈ సంవత్సరమూ ఉత్సవాల్లో కనకవల్లీ తాయారు లక్ష్మీ అమ్మవారికి అభిషేకం, అలంకార సేవ, సామూహిక కుంకుమార్చనలు జరిపించబడతాయని దేవస్థానం ఈఓ దామోదరహొరావు తెలిపారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పెద్దమ్మ తల్లి దేవాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22( మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మొదటిరోజు సోమవారం పాల్వంచ మండలం కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి )లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కలిశస్థాపన పూజ, హెూమపూజలు, గోపూజలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుపాల్గొన్నారు.ఈకార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు,దారా చిరంజీవి, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, సాంబయ్య, డిష్ నాగేశ్వరరావు.తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీతనాగాసీతారాములును ఘనంగా సత్కరించిన నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22 (మన వార్తా ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సుజాతనగర్ లోని వారి నివాసంలో సోమవారం పాల్వంచ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు బాణోత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్, లాలు నాయక్, తులసీరాం నాయక్, టెలికం సభ్యులు బోదాస్ కనకరాజు, సీనియర్ నాయకులు కున్సోత్ కిషన్, మంగీలాల్, చంటి, రాజు, కళ్యాణ్, రత్నాకర్ లు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ సేవా కార్యక్రమాలు చేస్తు అందరివాడిగా పేరున్న నాగా సీతా రాములు ప్రజల అవసరాలను గుర్తించి, స్పందించి, అందించే సేవ చేయడంలో మరింతగా ముందుకు సాగాలని కోరారు.

## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి)** నేటి నుండి తొమ్మిది రోజులపాటు నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి, చిన్న శంకరంపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో దుర్గామాత మండపాలను ఏర్పాటు చేసి భక్తులు అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు...



**నిజాంపేట సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో 540 యూరియా బస్తాల లోడ్ రావడంతో రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూ లైన్ లో నిలబడి యూరియా బస్తాలను తీసుకున్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు యూరియా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్ ల ద్వారా రైతుకు ఒక యూరియా బస్తా ను అందించామన్నారు.వరి పంటకు చివరి దశలో యూరియా మోతాదులో చల్లుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలత, తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, భాజా రమేష్, బొమ్మన మల్లేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో పాఠశాలలో బోధన చేస్తే కఠిన చర్యలు

**-ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్...**

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం తెలంగాణ ప్రభుత్వం దసరా ఉత్సవాలలో భాగంగా ఈనెల 21 నుండి అక్టోబర్ 3వ తారీకు వరకు




సెలవులు ప్రకటించిన నేపథ్యంలో కొన్ని పాఠశాలలు అక్రమంగా పిల్లలను నిర్బంధించి మరి బోధనలు చేస్తున్న విషయమై తెలుసుకొని పాఠశాలలకు వెళ్లి యాజమాన్యం వారితో చర్చించి వారిని ఇంటికి పంపించడం జరిగింది.పిల్లలకు ఇచ్చినటువంటి సెలవలలో పాఠశాల యజమాన్యం వారు భోధన చేస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఆ స్కూలుపై చర్యలు తీసుకునే విధంగా ఎన్ ఎస్ యు ఐ కార్యాచరణ చేపడుతుందని సురేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉర్సు శివ, కాటి సందీప్,తరుణ్ సింగ్, షేక్ షామీర్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలి...



**నార్సింగి సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ అయిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ను అమలు పరుస్తూ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకంగా అమలు చేయాలని, అర్హులైన వారికే ఇండ్లు ఇవ్వాలని ఆదేశించింది. ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు జరగకుండా, ఖచ్చితంగా అర్హులకే అందేలా ఇందిరమ్మ కమిటీలను నియమించి, ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా అనేక చర్యలు తీసుకుంది. గత నెల 23 న కలెక్టర్ రాహుల్ రాజ్ మండల పర్యటన సందర్భంగా పథకం పారదర్శకత కోసం పలు సూచనలు చేస్తూ ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను తెలుపుతూ సూచిక ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గామ పంచాయితీ కార్యాలయం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను తెలుపుతూ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించి నెల గడుస్తున్నా, సాక్షాత్తు కలెక్టర్ ఆదేశాలనే బేఖాతరు చేస్తూ ఇంత వరకు కొన్ని కార్యాలయాలలో లబ్ధిదారుల పేర్ల బోర్డు ఏర్పాటు చేయకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేర్లు బహిర్గతం చేయడం ఇష్టం లేకనా, లబ్ధిదారుల ఎంపిక లో ఏమైనా అవకతవకలు జరిగాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి , కలెక్టర్ ఆదేశాలను అమలు పరచక పోవడానికి కారణం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు ఇకనైనా స్పందించి వెంటనే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను తెలుపుతూ కార్యాలయం వద్ద బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఈ కంపెనీ మాకొద్దంటూ గ్రామస్తుల ఆందోళన...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మా కంపెనీ మాకొద్దంటూ మాజీ ఉప సర్పంచ్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులంతా కలిసి కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు, ఈ కంపెనీ మాకొద్దని కంపెనీ నిర్మిస్తే మా పంటలు నాశనం అవుతాయని ఆందోళన చేపట్టారు, ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ మనోజ్ కుమార్ తో పాటు గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో ఉన్న ఫార్మా కంపెనీ నుండి వెలువడే కాలుష్యంతో గ్రామంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ నిర్మాణం వెంటనే నిలిపివేయాలని ఆయన అధికారులను కోరారు, ఈ ఫార్మా కంపెనీ నిర్మాణం చేపడితే కాలుష్య జలాలన్ని కూడా పక్కనే ఉన్న చెరువులకు పోవడం జరుగుతుందని, దీంతో చెరువులో నీళ్లు త్రాగడానికి వచ్చే పశువులకు రోగాలు రావడం జరుగుతుందని పంట పొలాలు కూడా నాశనం అవుతాయని అధికారులు వెంటనే స్పందించి పరిశ్రమను నిలిపివేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృపావతి యాదగిరి, ప్రభాకర్, మనోజ్ కుమార్, అరుణ్, తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరం పై దాడి...




**గంభీరావుపేట సెప్టెంబర్ 22 మన వార్త ప్రతినిధి..** గజ సింగవరం గ్రామంలో ముచ్చ లక్ష్మయ్య, ముచ్చ సరోజను అను వారు గజ సింగవరం గ్రామ శివారులో ఒక గుడిసెలో గుడుంబా కాస్తున్నారు అని నమ్మదగిన సమాచారం రాగా ఎస్సైతన సిబ్బందితో దాడి చేయగా గుడిసెలో లక్ష్మయ్య ,సరోజన గుడుంబాకాస్తూ దొరికినారు వారి వద్ద రెండు లీటర్ల నాటు సారాను మరియు 20 లీటర్ల బెల్లం పానకం, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయనైనదని ఇట్టి దాడిలో ఎస్సై పి.అనిల్ కుమార్ మరియు సిబ్బంది బాలశ్రీనివాస్, అనిల్, సాయి రామకృష్ణ, వెంకటేష్, వేణు లు పాల్గొన్నారు అని ఎస్సైగంభీరావు పేట ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి):** కేంద్రప్రభుత్వం జీఎస్టీ పన్ను తగ్గిందుకు బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా రాజు మాట్లాడుతూ.దేశ ప్రజలందరికి దసరా పండుగ కానుకగా జీఎస్టీ తగ్గింపు చేసినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ స్లాబ్ 28శాతం నుంచి 18 శాతం తగ్గింపు నిర్ణయం వల్ల మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని, ఎలక్ట్రానిక్ పరికరాలపై తగ్గింపు, టూ వీలర్ పై గరిష్టంగా రూ 15000 , కార్ల ధరల పై లక్షా నుండి నాలుగు లక్షల వరకు తగ్గింపు వల్ల మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరుతుందని అన్నారు. అలాగే స్లాబ్ 12శాతం నుండి 5శాతం తగ్గింపు వల్ల నిత్యావసర ధరలు తగ్గనున్నాయని, 5శాతం ఉన్న స్లాబ్ మొత్తం మినహాయింపు ఇవ్వడం వల్ల అత్యవసర మందుల ధరలు, రోజు వాడే బిపి, షుగర్ మందుల ధరలు తగ్గనున్నాయని తెలిపారు.మోడీ దేశంలోని ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లు జీఎస్టీ పై తప్పుడు ఆరోపణలు చేయకుండా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలకు మేలు జరిగే సూచనలు చేయాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు అప్పం మధు యాదవ్, మోతె స్వామి, ఇటుకాల స్వరూప,నిరుపరాణి, బల్సుకూరి రాజేష్, ఉడుగుల మహేందర్,బొజ్జ శరత్, ఎమనగండ్ల రామస్వామి,గట్టు రాకేష్,ఆకుల పోచయ్య,ఆకుల తిరుపతి,మ్యాదరి శంకర్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 24 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.....**

**వేములవాడ సెప్టెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి )** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్. తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామనిహాఎస్పీ తెలిపారు.

## పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండగ : బండారి రుక్మాధర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కూలీలైన హైస్కూల్ వెనుక ఎంగిలి పూల బతుకమ్మ పండుగ తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం బండారి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక అని బండారి తెలిపారు. ప్రతి పల్లెలో ఎంగిలి పూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు పాటు గౌరమ్మను కొలిచే గొప్ప సంస్కృతి తెలంగాణది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సి లర్ రుక్మాంగాధర్ బండారి మరియుజీ. తిరుపతి, రామకృష్ణ, వాసు,రజనీకాంత్,రాజు తిరుపతి, కాళీ,మరియు రూప బండారి, సౌజన్య, మునిగ సుజాత,సృజన, రాజ్యలక్ష్మి, స్రవంతి, సంధ్య,రజిత, పద్మా, ఎం. సుజాత, మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పండుగ వేడుకల్లో, బస్తీ పెద్దలు మరియు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ పనులు పూర్తి చేయండి



**హనుమకొండ సెప్టెంబర్ 22(మనవార్త ప్రతినిధి):**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సోమవారం డా. బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి,భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని,జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తామన్నారు,జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి,రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ,డీఎఫ్ఓ లావణ్య,అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటరెడ్డి,పరకాల ఆర్డిఓ కే.నారాయణ ఎలక్ట్రిసిటీ,ఫారెస్ట్, నేషనల్ హైవే అథారిటీ,సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న గొర్రె ముచ్చు అరుణ్ తేజ – 30వ సారి ఏ పాజిటివ్ బ్లడ్ డొనేట్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం టౌన్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో భద్రాచలానికి చెందిన మహిళకు బ్లడ్ అత్యవసర సమయంలో, ఇట్టించాల్సిన విషయమై డోనర్ దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో, ఆ సమయంలో అకస్మాత్తుగా ఏ ఎస్ ఎన్ 24 న్యూస్ రిపోర్టర్ అరుణ్ తేజ పేషంట్ పరిస్థితిని చూసి డొనేట్ చేశాడు అట్టి విషయమై జి జి హెచ్ స్టాప్ సిబ్బందితో మాట్లాడుతూ ఆపదలో ఉన్న వాళ్ళు కోసం ఎన్నిసార్లైనా బ్లడ్ ఇవ్వటానికి సిద్ధమే అంటున్న అరుణ్ తేజ ప్రస్తుతానికి 30 సార్లు డొనేట్ చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం జరిగింది అలాగే ఏ సమయంలోనైనా బ్లడ్ అవసరమైనచో సిద్ధంగా ఉంటానని మాట్లాడాడు .

## వేములవాడ పట్టణంలో పోషణ మాస ఉత్సవాలు ప్రీస్కూల్ పై అవగాహన సదస్సు : ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య



**వేములవాడ సెప్టెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ కార్యక్రమలు చేయటం జరుగుతుంది అని తెలిపారు. సోమవారం రోజున వేములవాడ పట్టణంలో ప్రీస్కూల్ మీద తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు.మార్కెండేయ నగర్ కాలనీ బద్దిపోచమ్మ వీది ఎస్సి కాలనీ మహాలక్ష్మి వీధి అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ అంజమ్మ పోషణ అభియాన్ ఇంచార్జి రాజకుమార్ పాల్గొన్నారు. మార్కండేయ నగర్ కాలనీలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు మరియు పోషణ మాస ప్రతిజ్ఞలు నిర్వహించారు ఈ సందర్భంగా సీడీపీఓ సౌందర్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు ఎక్కవ పోషక విలువలు కలిగినే ఆహారం తీసుకోవాలని చెప్పటం జరిగింది పప్పులు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు మార్కండేయ నగర్ ఎస్సి కాలనీ బద్దిపోచమ్మ వీది మహాలక్ష్మివీధి అంగన్వాడి సెంటర్ల టీచర్లు కే జ్యోతి మునెమ్మ సిర్ప కృష్ణకుమారి సరోజన ఆయాలు తల్లులు గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతులకు సన్మానం..




**జమ్మికుంట, సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని పత్తి మార్కెట్లో సోమవారం క్రయ విక్రయాలను మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం పరిశీలించారు.నూతన పత్తి ని విక్రయానికి యార్డుకు తెచ్చిన రైతులను చైర్మెన్ సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతులు పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చే ముందు ఇంటి వద్దనే శుభ్రపరచుకొని, తేమలేకుండా తీసికొనివచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. సీ సీ ఐ కి పత్తిని అమ్ముకునే రైతులు తమ వివరాలను కపాస్ కిసాన్ మొబైల్ అప్లికేషన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.దళారులను నమ్మి మోసపోవద్దని,పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ తోపాటు కార్యదర్శి మల్లేశం, అడ్తిదారులు, ఖరీదుదారులు,రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో బిజెపి దే విజయం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి):** కార్యకర్తలే బిజెపి గెలుపుకు పునాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషితో అభివృద్ధి సాధిద్దాం మని రాబోయే ఎన్నికలలో బిజెపి గెలుపు ఖాయమని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బూతు అధ్యక్షుల ప్రక్షాళన కార్యక్రమం ఈనెల 25 నుండి పరిశీలన కార్యక్రమం ఉంటుందని ఎవరైతే పార్టీకి సమయం ఇవ్వని కార్యకర్తలు స్వచ్ఛందంగా తప్పుకొని నూతన కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని అప్పుడే పార్టీ ప్రతిష్ట కోసం పనిచేసిన వారు అవుతారని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ద్వారా అనేక నిధులు తెప్పించి అభివృద్ధి కార్యక్రమంలో ముందుంటామని, అలాంటప్పుడు ప్రతి కార్యకర్త కు న్యాయం జరుగుతుందని , అప్పుడే ప్రజలకు ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, దొంగల రవి తదితరులు పత్రిక సమాజంలో ఉన్నారు.

## 11 రోజులు 11 అవతారాలు...



**మల్యాల, సెప్టెంబర్ 22(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండల వ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మండల కేంద్రంలోని పలు మండపాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ ఏడాది 11 రోజులపాటు అమ్మవారు భక్తుల చేత విశేష పూజలు అందుకోనున్నారు. ఒక్కో రోజు ఒక్కో రూపంలో భక్తులకు అమ్మవారు తన దర్శన భాగ్యాన్ని కల్పించనున్నారు. నేడు బాల త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

# మోహన్‌లాల్ దృశ్యం 3 లాంచ్




మలయాళంలో క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన చిత్రం దృశ్యం . సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను సీట్లకు కట్టిపడేసే ఈ మూవీకి జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించాడు. మోహన్ లాల్ మీనా కాంబోలో వచ్చిన ఈ ఫ్రాంఛైజీలో దృశ్యం 2 కూడా వచ్చింది. కాగా ఇప్పుడిక మరోసారి ట్విస్టులతో కూడిన థ్రిల్‌ను ప్రేక్షకులకు అందించేందుకు మూడో పార్టుకు సంబంధించిన అప్‌డేట్ అందించారు మేకర్స్. దృశ్యం 3 సోమవారం లాంచ్ అయింది. కేరళలోని పూతొట్ట లా కాలేజీలో మోహన్ లాల్, జీతూజోసెఫ్ అండ్ టీం సమక్షంలో పూజా కార్యాక్రమాలతో దృశ్యం ఘనంగా మొదలైంది. దీంతోపాటు రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైనట్టు సమాచారం. మూడో పార్టులో కూడా మీనా మరోసారి తన పాత్రలో కనిపించనుంది. దృశ్యం 3లో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది టీం. మొత్తానికి చాలా కాలంగా ఎదురుచూస్తున్న దృశ్యం థర్డ్ పార్టుకు సంబంధించి క్రేజీ వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌తోపాటు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు మోహన్‌లాల్. జార్జ్‌కుట్టీ ప్రపంచంలోకి మరోసారి తీసుకొస్తూ.. అంటూ మోహన్ లాల్ షేర్ చేసిన ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతున్నాయి. దశ్యం ఫ్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని తెరకెక్కిస్తోంది.

# పవన్ కల్యాణ్ "ఓజీ" తుపాను మొదలైంది..




హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన ఓజీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ అభిమానులకు మరచిపోలేని తీపి జ్ఞాపకాన్ని అందించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేయాలని మేకర్స్ భావించిన పూర్తి వర్క్ కాకపోవడం వలన పోస్ట్ చేయాలని అనుకున్నారు. కాని పవన్ కళ్యాణ్ సూచన మేరకు అప్పటి వరకూ రెడీ అయిన ట్రైలర్‌ను అక్కడే విడుదల చేయడం జరిగింది. ఇక కొద్ది సేపటి క్రితం ఫైనల్ వెర్షన్ థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇది విడుదలవ్వగానే%ా% సోషల్ మీడియాను, సినిమా వర్గాలను పూర్తిగా షేక్ చేస్తోంది. దర్శకుడు సుజీత్ ఫుల్ మేకోవర్, తమన్ అదిరే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పవన్ కళ్యాణ్ పవర్‌ఫుల్ డైలాగ్స్, విలన్ లుక్స్ ఈ ట్రైలర్‌ను కొత్త రేంజ్‌కి తీసుకెళ్లాయి. ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ అవతారం, స్టైల్ , తమన్ మ్యూజిక్ , రిచ్ విజువల్స్ , క్లాస్ టు మాస్ పాకేజింగ్, చివర్లో పవన్ చెప్పిన "నా కొడకల్లారా..!" పంచ్ డైలాగ్ పూనకాలు తెప్పిస్తున్నాయి. ఈ డైలాగ్ విన్నవెంటనే అభిమానుల్లో గూస్‌బంప్స్ పుట్టించడంతో పాటు, ట్రైలర్‌కు ఊహించని రేంజ్‌లో బజ్ తీసుకొచ్చింది. గతంలో "లాస్ట్ పంచ్ మనదైతే వచ్చే కిక్కే వేరప్ప" లాంటి డైలాగ్ ఎంత హైప్ తీసుకువచ్చిందో, ఇదీ అదే స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పదవి చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి ఈ స్థాయి మాస్ యాంగిల్ రావడం అభిమానుల్లో సంబరాలు తెచ్చిపెట్టింది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ, పవన్ తన అభిమానుల కోసం, చిత్రాన్ని పట్టుదలగా తీసుకొని పూర్తి చేశాడు. సినిమా పై ఆయన ఉన్న డెడికేషన్ ట్రైలర్‌తో తెలిసిపోతుంది. ట్రైలర్ ట్రెండింగ్‌లో టాప్‌లో ఉంది. ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ప్రతి ప్లాట్‌ఫామ్‌లోనూ ట్రైలర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది ఫ్యాన్స్, సినీ విశ్లేషకులు ఒకే మాట అంటున్నారు .."ఇది తొలిరోజే ?100 కోట్లు రాబట్టే సినిమా!" అని కామెంట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 25న, విజయదశమి కానుకగా గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది. విడుదలకు ముందే ఈ స్థాయిలో హైప్ ఉండడం సినీ ఇండస్ట్రీకి ఒక పెద్ద విషయమే. "గెట్ రెడీ పవన్ కళ్యాణ్ 'ఓజీ'తో తెరపై మాస్ తుఫాన్‌ను ఎవరూ ఆపలేరు అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# శృతి హాసన్ కజిన్ తెలుగులో తోపు హీరోయిన్..



కమల్ హాసన నట వారసురాలిగా సినీరంగంలోకి అడుగుపెట్టింది శ్రుతి హాసన్. మొదట్లో వరుస ఫ్లాపులతో సతమతమైన ఈ అమ్మడు.. పవన్ కళ్యాణ్ జోడిగా గబ్బర్ సింగ్ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఈ మూవీ తర్వాత ఆమెకు తెలుగు, తమిళం భాషలలో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇటీవలే రజినీకాంత్, నాగార్జున నటించిన కూలీ చిత్రంలో కనిపించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో కొన్నాళ్ల క్రితం చక్రం తిప్పిన హీరోయిన్లలో శ్రుతిహాసన్ ఒకరు. కమల్ హాసన్ కూతురిగా సినీరంగంలోకి అడుగుపెట్టి ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది ఈ ముద్దుగుమ్మ. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జోడిగా శ్రుతి హాసన్ నటించిన గబ్బర్ సింగ్ సినిమా ఆమె కెరీర్ ను మలుపు తిప్పింది. దీంతో తెలుగు, తమిళంలో ఆమెకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. స్టార్ హీరోలతో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అయితే కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో ఈ బ్యూటీ సైలెంట్ అయ్యింది. అంతేకాదు సినిమాలు సైతం తగ్గించేసింది. ఇటీవలే సూపర్ స్టార్ రజినీకాంత్, నాగార్జున కలిసి నటించిన కూలీ చిత్రంలో కీలకపాత్రలో కనిపించింది. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ చేయలేదు. ఇదిలా ఉంటే..టాలీవుడ్ ఇండస్ట్రీలో శ్రుతిహాసన్ కజిన్ ఉన్నారని మీకు తెలుసా.. ? ఆమె సైతం ఒకప్పుడు తోపు హీరోయిన్. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ వంటి స్టార్ హీరోలతో బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో నటించింది. ఇంతకీ ఆమె ఎవరంటే.. శ్రుతిహాసన్ కజిన్ మరెవరో కాదండి.. సీనియర్ హీరోయిన్ సుహాసిని. కమల్ హాసన్ ఆమెకు బాబాయ్ అవుతాడు. అంటే సుహాసినికి శ్రుతి హాసన్ చెల్లెలు అవుతుంది. ఒకప్పుడు తెలుగులో వెంకటేశ్, చిరంజీవి, బాలకృష్ణతో బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో నటించింది.

# వెంకీ 77 సెట్స్‌పైకి వెళ్లే టైం ఫిక్స్..!



వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్.. టాలీవుడ్‌లో ఈ కాంబినేషన్‌కు ఉన్న క్రేజే వేరు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్ అందించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలు ఆల్‌టైమ్ ఎవర్‌గ్రీన్ సూపర్ హిట్ సినిమాల జాబితాలో ఉంటాయి. ఇక ఈ ఇద్దరూ కలిసి కొత్త సినిమాకు ఫుల్ టైం పనిచేయబోతున్నారని తెలిసిందే. వెంకీ 77 వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రాండ్‌గా లాంచ్ అయింది. కాగా ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. తాజా కథనాల ప్రకారం వెంకీ 77 అక్టోబర్ మొదటి వారంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ కొనసాగనుందట. అంతేకాదు కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టిని హీరోయిన్‌గా ఫైనల్ చేయనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తుండగా.. ఈ వార్తలపై త్రివిక్రమ్ టీం నుంచి అఫీషియన్ అనౌన్స్‌మెంట్ వస్తుందా..? అనేది తెలియాల్సి ఉంది. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సీనియర్ నిర్మాత ఎస్ రాధాకృష్ణ తెరకెక్కించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించనున్నాడని తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు వెంకీ. మరి త్రివిక్రమ్-వెంకీ కాంబో ఎలాంటి వినోదాన్ని అందించబోతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అంపైర్ వల్లే ఓడిపోయాం..


## భారత్‌పై ఓటమితో పాక్ కెప్టెన్ మెంటల్ స్టేట్‌మెంట్



ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన సూపర్ 4 మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్ ఔట్ అయిన తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా వేసిన బంతిని ఫఖర్ జమాన్ బ్యాట్ అంచుకు తాకి కీపర్ సంజూ శాంసన్ చేతుల్లోకి వెళ్లింది. అయితే, శాంసన్ క్యాచ్ పట్టే క్రమంలో బంతి నేలకు తాకిందా లేదా అనే దానిపై సందేహం నెలకొనడంతో ఆన్‌ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్‌ను ఆశ్రయించారు. పలు కోణాల్లో రివ్యూ చూసిన తర్వాత థర్డ్ అంపైర్ ఫఖర్‌ను ఔట్‌గా ప్రకటించాడు. ఈ నిర్ణయంపై పాకిస్తాన్ ఆటగాళ్లు, అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫఖర్ జమాన్ ఔట్ అయిన తర్వాత కూడా తన అసంతృప్తిని స్పష్టంగా వ్యక్తం చేశాడు. అతని ఔట్‌పై పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు, ప్రముఖ వ్యాఖ్యాతలు కూడా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, అంపైర్ నిర్ణయం సరికాదని పేర్కొన్నారు. అయితే, ఈ వివాదంపై పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ ఆలీ ఆఘా పోస్ట్-మ్యాచ్ ప్రెస్‌మీట్‌లో స్పందిస్తూ, విమర్శలకు గురైన అంపైర్ నిర్ణయంపై తన అభిప్రాయాన్ని చెప్పాడు. "నిర్ణయం గురించి నాకు నిజంగా తెలియదు. అయితే, నాకు అనిపించినంతవరకు, బంతి కీపర్ చేతుల్లోకి వెళ్లడానికి ముందు నేలకు తగిలినట్టు అనిపించింది. కానీ అంపైర్లు కూడా తప్పులు చేయొచ్చు. నేను కూడా తప్పుగా చూసి ఉండవచ్చు" అని సల్మాన్ పేర్కొన్నాడు. ఫఖర్ జమాన్ ఆడుతున్న తీరును ప్రశంసిస్తూ, అతను గనుక పవర్‌ప్లేలో కొనసాగించి ఉంటే స్కోర్ 190కి చేరుకునేదని అభిప్రాయపడ్డాడు. ఫఖర్ ఔట్ జట్టుపై ప్రభావం చూపినప్పటికీ, ఓటమికి ఇది ఒక్కటే కారణం కాదని, భారత్ క్రమశిక్షణతో బౌలింగ్ చేసిందని, తమ జట్టు బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో చేసిన పొరపాట్లు కూడా ఓటమికి దారితీశాయని ఆఘా అంగీకరించాడు. సల్మాన్ ఆలీ ఆఘా చేసిన ఈ వ్యాఖ్యలు, వివాదంపై ప్రత్యక్షంగా స్పందించకుండానే, అంపైర్ నిర్ణయంపై సందేహాలను వ్యక్తం చేయడం ద్వారా విమర్శకులను సంతృప్తి పరిచే ప్రయత్నం చేసినట్టుగా భావించవచ్చు. మొత్తంగా, ఫఖర్ జమాన్ ఔట్ వివాదం, భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లో మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. అయితే, ఈ విషయంలో ఐసీసీ నుంచి ఎలాంటి అధికారిక చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ఆనంద్‌కు రెండు స్వర్ణాలు

– తొలి స్కేటర్‌గా రికార్డు....



న్యూఢిల్లీ: ప్రపంచ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్‌షిపలో ఆనంద్‌కుమార్ వేల్‌కుమార్ (22) చరిత్ర సృష్టించాడు. ఆదివారం జరిగిన 42 కి.మీ మారథాన్‌లో విజేతగా నిలిచిన ఆనంద్ ఈ టోర్నీలో రెండు స్వర్ణాలు నెగ్గిన తొలి భారత అథ్లెట్ అయ్యాడు. అంతకుముందే 1000మీ. స్ప్రింట్‌లోనూ స్వర్ణం గెలిచిన ఈ తమిళనాడు స్కేటర్ వరల్డ్ చాంపియన్‌షిపలో పోడియం సాధించిన మొదటి ప్లేయర్ అయ్యాడు. అంతేగాక 500మీ. స్ప్రింట్‌లోనూ కాంస్యం అందుకున్న ఆనంద్.. ఒకే వరల్డ్ స్పీడ్ స్కేటింగ్ ఈవెంట్‌లో 3 పతకాలు సాధించిన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## అంగన్వాడీ పిల్లలతో బతుకమ్మ సంబరాలు



**శ్రీరంగాపురం సెప్టెంబర్ 22 : (మనవార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంగన్వాడి మూడవ సెంటర్లో అంగన్వాడి పిల్లలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని అంగన్వాడీ టీచర్ మంజులారాణి తెలిపారు. అంగన్వాడి పిల్లలతో పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బొడ్డెమ్మలు ఆడిస్తూ చక్కగా కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు గాయత్రి,సువర్ణ,గీత,కళావతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అవనీ జూనియర్ కాలేజీలో బతుకమ్మ పండుగ వేడుకలు




**హనుమకొండ 22సెప్టెంబర్ (మనవార్త ప్రతినిధి):**హనుమకొండ,హసన్ పర్తి మండలం, స్థానిక భీమారంలోని అవని జూనియర్ కాలేజ్ లో బతుకమ్మ పండుగ సంబరాలను అట్టహాసంగా ప్రారంభించిన అవనీ జూనియర్ కాలేజీ చైర్మన్ జక్కుల శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వేములవాడ ప్రాంతం నుంచి ఉద్భవించిందని పలు పురాణాలు చెబుతున్నారు. తంజావూరులోని రాజరాజేశ్వర ఆలయంలోని మహా శివలింగం వేములవాడకు చెందినదిగా చెబుతారు. చోళరాజైన రాజరాజు పాలన కాలంలో వేములవాడ నుంచి బృహత్ శివలింగాన్ని తంజావూరు తరలించి బృహదీశ్వరరాలయంలో ప్రతిష్టించాడం జరిగినది. బృహదమ్మ పార్వతి నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను.అమ్మవారిని ఊరడించేందుకు, తమ దుఃఖాన్ని చోళులకు తెలియజేసేందుకు మెరూ పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు.అప్పటి నుంచి ఏటా బతుకమ్మను పండుగను ప్రతికగా జరుపుకుంటారు అంటూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక.ఇది ప్రకృతితో మానవుల అనుబంధాన్ని సూచిస్తుంది. బతుకమ్మ అంటే జీవితం మరియు అమ్మ అని అర్థం, ఇది స్త్రీల జీవితాన్ని,జీవాన్ని గౌరవిస్తుంది.ఆడపిల్లలందరూ అత్తవారింటి నుంచి పుట్టింటికి చేరి ఈ పండుగను సంతోషంగా జరుపుకుంటారు.ప్రకృతితో అనుబంధం బతుకమ్మ పండుగ భూమి,నీరు మరియు మానవుల మధ్య ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. అమావాస్యతో ప్రారంభించి, తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించే పువ్వులతో బతుకమ్మను అలంకరించి,ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతారు.బతుకమ్మ పండుగ శరన్నవరాత్రులలో ఒక భాగం అమావాస్యతో మొదలై దుర్గాష్టమితో ముగుస్తుంది.ఈ సమయంలో స్త్రీలు గౌరీ దేవిని బతుకమ్మగా పూజిస్తారు.ఎంగిలి పూల బతుకమ్మ అమావాస్య నాడు బతుకమ్మ పండుగ మొదటి రోజు వేడుకలను ఎంగిలి పూల బతుకమ్మ అంటారు.ఈ రోజున, పెద్దలకు నివేదన చేసి,భోజనం చేసి,ఆ తర్వాత బతుకమ్మను పేర్చడానికి పువ్వులను సిద్ధం చేస్తారు.భోజనం చేయడాన్ని ఎంగిలి పడటం%ఎ%అంటారు,అందుకే దీనికి ఎంగిలి పూల బతుకమ్మ అని పేరు వచ్చింది.అని తెలియజేశారు. అవన్నీ జూనియర్ కాలేజీ డైరెక్టర్స్ ఎర్రం రమేష్, అంబరగొండ సంతోష్,జక్కుల యాకాంత్, మరుపాల రాజ్ కుమార్, తోట రఘు,గుండెకారి రాజ్ కుమార్, జింకజూమ్ దయాకర్,మరియు లెక్చరర్స్ చిరంజీవి,దేవేందర్, విష్ణువర్ధన్,గణేష్,లోకానంద చారి,రమేష్,సంతోష్ రావు, నవీన్,సుభాష్,స్కై స్కూల్ మిత్రుడు పిఈటి శ్రీధర్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు



**మునగాల, సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి)** మునగాల మండల వ్యాప్తంగా సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.మండల పరిధిలోని పలు గ్రామాల్లో పురవీధుల గుండా అమ్మవారి విగ్రహాలను ఊరేగింపు చేసి విగ్రహ ప్రతిష్ట చేశారు. తొమ్మిది రోజులపాటు వివిధ అలంకరణలతో ఏర్పాటు చేస్తూ విశిష్ట పూజల అందిస్తున్నట్లు కమిటీ సభ్యులు మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు ప్రత్యేక మండప ఏర్పాట్లు చేస్తూ దేవి అమ్మవారిని కొలువు తీర్చారు. ఈ పూజ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పలువురు కోరారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కమిటీగా ఏర్పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.తొలుత మండల కేంద్రంలోని శివాజీ యూత్ నిర్వహించడం దేవి నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పద్మావతి రెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగాటివేలాద్రి పాల్గొన్నారు.పతాక ఆవిష్కరణ చేసి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.

## ప్రారంభమైన దేవి నవరాత్రుల ఉత్సవాలు..



**-కొలువుదీరిన అమ్మవారు...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి):** హిందువులకు ముఖ్యమైన పండుగలలో దసరా ఒకటి. తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు దసరా పండుగ వేడుకలు నిర్వహిస్తారు. శరత్నవరాత్రుల లో భాగంగా విద్యుత్ కాంతులతో ,రకరకాల సిరిస్ బలుబులతో దేవీ మండపాలను సుందరంగా తీర్చి దిద్దారు. డప్పు చప్పుళ్ళు దేవి విగ్రహాలను మండలాలకు తరలించారు. తొమ్మిది రోజులపాటు అమవారికి ఉదయం,సాయంత్రం విశేష పూజలు,నైవేద్యాలు, చండి యాగాలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజులపాటు రోజుకో అవతారంలో అమ్మవారు దర్శనమివ్వనున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

## శాలిపేటలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు...



**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల పరిధిలోని శాలిపేట్ గ్రామంలో 28వ వార్షికోత్సవాని పురస్కరించుకొని ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా మొదటి రోజు బాలా త్రిపుర సుందరీ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న కోదాడ డీఎస్పీ



**కోదాడ, సెప్టెంబర్ 22(మన వార్త ప్రతినిధి)** ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేసి కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. కోదాడ పట్టణానికి చెందిన బాడిశ సత్యనారాయణ అనే వ్యక్తి పుట్టుకతో ఒక కాలు పోగా, మధ్యలో రోడ్డు ప్రమాదంలో మరొక కాలు కోల్పోయాడు. దీంతో ఇంట్లో నుంచి కదలేని పరిస్థితి. కుటుంబ భారాన్ని పోషించేందుకు చేతుల సాయంతో కుట్టుమిషన్ నేర్చుకున్న సత్యనారాయణ రోజు ఇంటి నుంచి మిషన్ దగ్గర రావడానికి ట్రై సైకిల్ లేకపోవడంతో ఆటోకి రోజుకు 200 రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. సత్యనారాయణ దుస్థితిపై పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి దివ్యాంగుడికి తన సొంత ఖర్చులతో ట్రై సైకిల్ కొనుగోలు చేశాడు. తన అతని ఇంటికెళ్లి ట్రైసైకిల్హౌఅందజేశారు.

## కోదాడ పట్టణ సీఐ శివశంకర్ కు మాజీ సర్పంచ్ ఎర్నేని ఆధ్వర్యంలో అభినందనలు



**కోదాడ, సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి)** కోదాడ సిఐ శివ శంకర్ నేర పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా రివార్డు తీసుకోవడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణ సిఐ కార్యాలయంలో ఇటీవల ఎస్పీ నుండి రివార్డు పొందిన సిఐ శివశంకర్ కు స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్లతో కలిసి ఘనంగా అభినందించి మాట్లాడారు. కోదాడ పట్టణంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయాలని కోరారు. విధి నిర్వహణలో అంకితభావం, శాంతిభద్రతలకు నిరంతర కృషి చేస్తున్న పోలీస్ అధికారులకు ప్రజల నుండి నిత్య ఆదరణ ఉంటుందన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించి భవిష్యత్తులో సిఐ శివశంకర్ మరెన్నో అవార్డులు రివార్డులు పొందాలని ఆకాంక్షించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసిన గోవిందు దంపతులు

**పెబ్బేరు.సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి)** శాఖాపూర్ (వై)గ్రామంలోని ఆంజనేయస్వామి మందిరంలో సోమవారం కావలి గోవిందున్యాయవాది, కాంగ్రెస్ నాయకుడి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధాన అర్చకుల నుంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు.ముందుగా గ్రామస్తుల ఆధ్వర్యంలో దుర్గామాతను ట్రాక్టర్ లోని ఊరేగింపు భజన పాటలతో గ్రామస్తులు ఆంజనేయస్వామి మందిరంలో అమ్మవారి పూజలో బాలచంద్రారెడ్డి, సందీప్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, గుర్రం సహదేవ్,మండ్ల ప్రవీణ్,గొల్ల లక్ష్మన్న,కుమ్మరి వెంకటయ్య,కుమ్మరి పెద్ద నరసింహ,నారాయణ జక్కుల మన్యం, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో అమ్మవారి పూజలో పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో రోడ్డు నిర్మాణం...





**-పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న బోడంపహాడ్ గ్రామ యువత...**

**షాబాద్ సెప్టెంబర్ 22 మనవార్త ప్రతినిధి** షాబాద్ మండలం బోడంపహాడ్ గ్రామం అంతారం గేటు నుండి బోడంపహాడ్ విలేజ్ వరకు మట్టి రోడ్డు నిర్మాణానికి నడుబిగించిన గ్రామ యువత.తీవ్ర ఇబ్బందులకు గురవుతు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించవల్సి అన్న ఉద్దేశంతో యువకులు అంతా ఏకమై తమ తమ వంతు సహాయ సహకారం చేసుకొని డబ్బుని కూడబెట్టి నిర్మాణ పనులు చెపట్టారు. వార్త పత్రికలలో ఎన్ని కథనాలు వచ్చినా ఏ ఒక్క నాయకుడు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఎలక్షన్స్ టైం లో రాజకీయ నాయకులు వచ్చి నూతన రోడ్డు నిర్మాణం చేపిస్తామని హామీ ఇచ్చిన ఘటనలు చాలా వున్నాయి కానీ ఏ ఒక్క నాయకుడు ముందుకు రావడం లేదు అందువలన బోడంపహాడ్ గ్రామ ప్రజల సహాయంతో రోడ్డు మంచి చేసుకుంటున్నామన్నారు. ఈసారి ఎలక్షన్ కు ఓటు కావాలంటూ ఎవరైనా వస్తే వారికి తగిన బుద్ధి చెపుతామంటూ హెచ్చరించారు.రోడ్డు నిర్మాణానికి సహకరించిన అందరికీ గ్రామ యువత ధన్యవాదాలు తెలిపారు.

## దుర్గా యువ యూత్ వారి ఆధ్వర్యంలో దుర్గామాత ఊరేగింపు...



**ఇల్లందకుంట, సెప్టెంబర్ 22, (మనవార్త):** సిరిసిడు గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా యువ యూత్ వారి ఆధ్వర్యంలో దుర్గామాత ఊరేగింపు ఘనంగా నిర్వహించారు , దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు యాద ధనుంజయ్ ఆధ్వర్యంలో మొదటి రోజు బాల త్రిపుర సుందరి అలంకరణ పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పూజలో సాములు యాంసాని సునీల్, వెనిశెట్టి నాగరాజు, యాదరాజు, యాద కార్తీక్, కొండ వినయ్, కొక్కులు విష్ణు మరియు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిరాం స్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 22(మనవార్త):** శ్రీ సాయిరాం స్కూల్ బి బాజునూర్ గ్రామంలో కరస్పాండెంట్ బుర్ర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు మరియు దుర్గామాత వేషధారణలో ఉత్సాహాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా పిల్లలతో , టీచర్స్ బృందం కలిసి ఆటపాటలతో కనుల పండుగగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుర్ర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ మహిళలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో

## రాణించిన కామాక్షిపురం ప్లే గ్రౌండ్ విద్యార్థులు



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 22, మనవార్త.** జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21, 2025 ఆదివారం నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ల్యాండ్ స్పేస్ గార్డెన్‌లో కరాటే బెల్ట్ పరీక్ష నిర్వహించబడింది. సెన్సే రాపోలు సుదర్శన్, మాస్టర్ బి.విశ్వనాథం, కోచ్ నవీన్ నాయక్ మార్గ దర్శకత్వంలో కామాక్షిపురం ప్లే గ్రౌండ్‌లోని మా విద్యార్థులు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ముఖ్యంగా శ్రీకాంత్,%హా/రా%యు బాలకృష్ణ ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ 2వ డాన్ గెలిచాడు. ఉదయ్ శ్రీ, రక్షిత్ లకు బ్రౌన్ బెల్ట్‌లో డిప్లొమాలు లభించాయి. కోచ్ నవీన్ నాయక్ తల్లిదండ్రుల నిరంతర మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేటి ప్రపంచంలో కరాటే యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఈ విలువైన కళారూపాన్ని నేర్చుకోవాలని ఆయన ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించారు. కరాటే ఆత్మరక్షణను నేర్పించడమే కాకుండా క్రమశిక్షణ, నైతిక విలువలు, ఫిట్‌నెస్, మొత్తం శ్రేయస్సును కూడా పెంపొందిస్తుంది. గత 12 సంవత్సరాలుగా, కోచ్ నవీన్ నాయక్ కామాక్షిపురం ప్లే గ్రౌండ్‌లో అన్ని వయసుల వ్యక్తులకు ఉచిత కరాటే శిక్షణను అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కరాటే ప్రయోజనాలను ఉపయోగించుకోవాలని మేము ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నాముహౌఅన్నారు.